నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
ఎన్టీఆర్ - కృష్ణా
శుక్రవారం 10 మే 2024 పేజీలు 9

## కేశినేని శివనాథ్ కి మద్దతు తెలిపిన నవతరం పార్టీ

విజయవాడ, మేజర్ న్యూస్ : తమ పార్టీ అభ్యర్థు ల్లో కొందరికి ఈసీ గాజు గ్లాసు గుర్తు కేటాయిం చిందనీ, వైసిపి ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల కూడదనే ఉద్దేశ్యంతోనే పోటీ నుంచి నవతరం పార్టీ విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి యన



మండ్ర కృష్ణకిషోర్ విరమిస్తున్నట్లు నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం ప్రకటిం చారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్ర హ్మణ్యం,నవతరం పార్టీ విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి యనమండ్ర కృష్ణకిషోర్ గురువారం టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ ను కలిశారు. రాష్ట్రంలో జగన్ రాక్షసపాలనను అంతం చేయడానికి ఎన్డీయేకు భేషరతుగా మద్దతు తెలుపుతున్నట్టు ప్రకటించారు. అలాగే నవతరం పార్టీ తరుపున పోటీ చేస్తున్న నాలుగు పార్లమెంట్ స్థానాలు, తరువాయి 2లో..

### జగ్గయ్యపేటను అన్ని విధాలుగా

## అభివృద్ధి చేశా..

- ఉదయభాను
- పేదల సంక్షేమాన్ని అడ్డుకున్న మోసగాడు చంద్రబాబు: సామినేని
- 10వేల కోట్ల రూపాయల నిధులు జమ కాకుండా కుట్ర
- కూటమి గెలవకూడదని కోరుకుంటున్న ప్రజలు



4లో..

## మీరు ఓటు వేయండి.. అధికారులపై చర్యలు తీసుకుంటాం..

- ఇప్పటికే ఎన్నికల కమిషన్ కి నివేదిక అందించాం
- ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి
- వచ్చే ఎన్నికలలోపు మీ గ్రామంలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేస్తాం
- మీకు కలిగిన అసౌకర్యానికి క్షమించండి
- నిడమర్రు దళితవాడ ప్రజలకు కలెక్టర్,ఎస్పీ భరోసా



8లో..

### జగన్ అహంకారం అణచడానికి

## పునాది వేసిన సేనాని పవన్ కళ్యాణ్



- టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)
- కూటమి ఏర్పాటుకు పవన్ కళ్యాణ్ కారణం
- విజయవాడలో పవన్ ప్రచార ర్యాలీ
- పవన్ కళ్యాణ్‌కి స్వాగతం చెప్పిన కేశినేని శివనాథ్,గద్దె
- జన సైనికుల్లో ఉత్సాహం నింపిన కేశినేని శివనాథ్
- పంజాసెంటర్ లో బహిరంగ సభ

పశువుల హాస్పటల్ దగ్గర ప్రారంభమైన ర్యాలీ

- లక్షలాది మంది ప్రజలు హాజరు
- జనంతో కిక్కిరిసిపోయిన రోడ్లు

విజయవాడ,మేజర్న్యూస్:జనసేనపార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కి ఎక్కడ తగ్గాలో, ఎక్కడ నెగ్గాలో తెలియటమే కాదు గత ఐదేళ్లుగా రాష్ట్రాన్ని దోచు కుతింటున్న జగన్ అహంకారం ఎలా అణచాలో కూడా తెలుసునని,ఎన్డీయే కూటమి ఏర్పడటానికి పవన్ కళ్యాణ్ కృషే కారణమని టిడిపి విజయ వాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడలో తరువాయి 2లో..

### కనకదుర్గ ఫ్లైవర్‌తో ట్రాఫిక్ కష్టాలు తీర్చింది

## ఎంపి కేశినేని నానినే

### షేక్ ఆసిఫ్

విజయవాడ పశ్చిమ,మేజర్న్యూస్ : విజయవాడ పశ్చిమ నియోజక వర్గం 39వ డివిజన్ గుడివాడ నరేంద్ర ఆధ్వర్యంలో కుమ్మరిపాలెం, "కౌస్తుభ నివాస్" అపార్ట్మెంట్స్ వాసుల ఆహ్వానం మేరకు పశ్చిమ



నియోజకవర్గ వైయస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్, మేయర్ రాయన భాగ్యలక్ష్మి లతో కలిసి పాల్గొన్న ఎంపీ కేశినేని నాని కుమార్తె కేశినేని శ్వేత, రాష్ట్ర జైన్ కార్పొరేషన్ చైర్మన్ మనోజ్ కొఠారి, కార్పొరేటర్ గుడివాడ రాఘవ నరేంద్ర లతో కలిసి అపార్ట్మెంట్ పరిధిలోని శ్రీమునిసువ్రత్ జైన్ టెంపుల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాతాజీ అమీరసాశ్రీజీ మా. సా కేశినేని శ్వేతకి, వైయస్సార్సీపీ నాయకులకు ఆశీర్వాదాలు అందించారు.ఈ సంద ర్భంగా అపార్ట్మెంట్ వాసులకు అన్నీ విధాలా ప్రభుత్వం నుండి, కేశినేని భవన్ ద్వారా అండగా ఉంటామని చెప్పారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలోని సంక్షేమం, రాష్ట్రాభివృద్ధిని వివరించి, జైన్, రాజస్తానీ సామాజికవర్గానికి కల్పించిన రాజకీయ అవకాశాలను వివరించారు. మీ ట్రాఫిక్ కష్టాలను తీరుస్తున్న కనకదుర్గ ఫ్లైఓవర్ ను సాధించి, అందుబాటులోకి తెచ్చింది ఎంపీ కేశినేని నాని అని,అందరికీ అందు బాటులో ఉంటూ, ప్రజా సేవలో నిబద్ధతతో పనిచేస్తున్న షేక్ ఆసిఫ్ ని ఎమ్మెల్యేగా, కేశినేని నానిని మళ్ళీ తరువాయి 2లో..

## బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ

- ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్
- టిడిపిలో చేరిన ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు
- వైసిపి వీడిన ముదిరాజ్ రాష్ట్ర కమిటీ సభ్యులు
- 200 మంది టిడిపి కండువా కప్పుకున్న ముదిరాజ్ లు



8లో..



6లో..

## చంద్రబాబు చేసిన మేలు ఒక్కటైన గుర్తుకు వస్తుందా?

## జగనన్నకే యం.ఆర్.పీ.యస్,మద్దతు

- మాదిగల ఆత్మ గౌరవం చంద్ర బాబుకు తాకట్టు పెట్టిన మంద కృష్ణ మాదిగ
- మాదిగల ద్రోహి చంద్రబాబు...
- దళిత వ్యతిరేకి నరేంద్ర మోడీ...
- రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మయ్య మాదిగ



7లో..

## (మొదటిపేజీ తరువాయి)
# కేశినేని శివనాథ్ కి మద్దతు తెలిపిన నవతరం పార్టీ

ఆరు ఎమ్మెల్యే స్థానాల నుంచి విరమించుకున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం, కేంద్రం సహకారం, పవన్‌కల్యాణ్ లాంటి ప్రజాసేవకుడు అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు ఆలోచించి , రాష్ట్ర ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని ఎన్డీయే కి మద్దతు తెలిపినందుకు కృతజ్ఞతలు తెలియ జేశారు.ఇప్పటికే టిడిపి అధినేత చంద్రబాబు నవతరం పార్టీ మద్దతును స్వాగతించారు.

# పునాది వేసిన సేనాని పవన్ కళ్యాణ్

గురువారం జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రచార ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీ పశువుల హాస్పిటల్ దగ్గర ప్రారంభమై విశాలాంధ్ర రోడ్డు, ఏలూరు రోడ్డు, అప్సరా థియేటర్, ఉడా ఆఫీస్, లెనిన్ సెంటర్, ఐలాపురం హొటల్ సెంటర్, న్యూ ఇండియా హొటల్ సెంటర్, స్టేషన్ రోడ్, లో బ్రిడ్జ్ కాళేశ్వరరావు మార్కెట్ మీదుగా పంజా సెంటర్ వరకు సాగింది. ఈ ర్యాలీ సందర్భంగా విజయవాడ రహదారులు జనసంద్రంగా మారాయి. వీధులన్నీ జనంతో పోటెత్తాయి.కాషాయం.. పసుపు.. తెలుపు... జెటండాలు ఒక్కటయ్యాయి. జెండాలు వేరైనా నినాదం ఒకటైంది. జై చంద్రబాబు .. జైజై పవన్ కల్యాణ్... నినాదాలు నగర వీధుల్లో మార్మోగాయి. తమనేతలకు జనసేన , టిడిపి, బిజెపి నేతలు ఘనస్వాగతం పలికారు. పశువుల హాస్పటల్ దగ్గర ప్రారంభమైన ఈ ర్యాలీ ఏలూరు రోడ్డు చేరేందుకు గంటన్నర సమయం పట్టింది. పార్టీ కార్యాకర్తలతో పాటు మహిళలు, చిన్నారులు కూడా పాల్గొన్నారు. రోడ్డుకి ఇరువైపుల మహిళలు నిలబడి చేతులుపుతూ మద్దతు తెలియజేశారు. ఐదేళ్లగా భయం చాటున దాగిన దైర్యం కట్టలు తెంచుకున్నట్లు రెట్టింపు ఉత్సాహంతో వయో బేధం లేకుండా అందరూ రోడ్లపై పార్టీ జెండాలు పట్టుకుని వచ్చారు. ఇక పంజా సెంటర్ లో జరిగిన బహిరంగ సభకి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి స్వాగతోపన్యాసం చేయగా...అనంతరం కేశినేని శివనాథ్ మాట్లాడారు. విజయవాడలో ఎన్డీయే కార్యకర్తలకు ప్రధాన మంత్రి మోదీ ర్యాలీ, పవన్ ర్యాలీ తో డబుల్ జోష్ వచ్చిందన్నారు. పవన్ కళ్యాణ్ వల్లే కూటమి కలయిక ఇంత అద్భుతంగా జరిగిందన్నారు. ఎన్డీయేలోకి తెలుగుదేశంపార్టీ ఆహ్వానించటానికి ప్రధాన కారణం పవన్ కళ్యాణ్ అని ఉద్ఘాటించారు. పవన్ కళ్యాణ్ కు ఎక్కడ తగ్గాలో, ఎక్కడ నెగ్గాలో తెలిసిన వ్యక్తి అంటూ కార్యకర్తల్లో జోష్ నింపారు. కొన్ని విషయాల్లో త్యాగం చేసి ఆంధ్రప్రదేశ్ ప్రజల హృదయాలు నెగ్గారని కొనియాడారు. గాడి తప్పిన ఈ రాష్ట్రం చంద్రబాబు, మోదీలతోపాటు మీ నాయకత్వంలో రాష్ట్రం గాడిలోకి రావాలని అభివృద్ధి పథంలో పయనించాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజా జీవితంలో ఇబ్బందిన పెట్టిన నాయకులకి ఈ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని..ఎన్డీయే అభ్యర్థులకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్ర నిర్మాణం కోసం రక్త సంబంధాన్ని పక్కన పెట్టి శ్రమిస్తున్న నాయకుడు కేశినేని శివనాథ్ అన్నారు. కూటమి ఎందుకు ఏర్పడింది...ఎందుకు కోసం పోరాడుతుందనే విషయాలు గ్రహించి రాష్ట్ర ప్రయోజనాల కోసం కుటుంబ విభేదాలను దాటి తెలుగుదేశంపార్టీ తరుఫున విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి గా పోటీచేస్తున్నారని కొనియాడారు.

# ఎంపి కేశినేని నానినే

ఎంపీగా గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ వాసులు,డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# గుడివాడలో ఎమ్మెల్యే కొడాలి నాని విజయం తథ్యం

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన గుడ్లవల్లేరు మండల టిడిపి కార్యకర్తలు


గుడ్లవల్లేరు 09: గుడ్లవల్లేరు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టిడిపి కార్యకర్తలు వైసీపీలో చేరారు. మండలంలోని అంబేద్కర్ నగర్, జేమ్స్ పేట,



నీలకంఠేశ్వరపురం, నెహ్రూనగర్ లకు చెందిన 150 మంది టిడిపి కార్యకర్తలకు వైసిపి కన్వీనర్ సాయన రవి.... నాయకుడు పాలేటి చంటి పార్టీ కండువాలు కప్పి వైసిపిలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూరాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభంజనం విస్తుందనీ జగన్ సీఎం కావడం తథ్యమన్నారు. దేవుడు ఆశీస్సులు,ప్రజలదయా,సహకారాలతో ఎమ్మెల్యే కొడాలి నాని భారీ మెజార్టీ గెలిచి తిరిగి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు.కులం,మతం, పార్టీ చూడకుండా అర్హతే ప్రామాణికంగా సీఎం జగన్ ప్రజలందరికీ మంచి చేస్తున్నారనీ ఆయన పేర్కొన్నారు.ఫ్యాన్ కు ఓటేస్తేనే రాష్ట్రంలో అక్క చెల్లెమ్మల రాజ్యం కొనసాగుతుందనీ,ఫ్యాన్ కు ఓటేస్తేనే లంచాలు వివక్ష లేకుండా పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలు అందుతాయనీ. గుడివాడలో ఎమ్మెల్యే కొడాలి నానిను ఓడించలేక కూటమీ నేతలు దొడ్డిదారి రాజకీయాలు చేస్తున్నారని పార్టీ నేతలు మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ ఎమ్మెల్యే కొడాలి నానికు మద్దతు తెలిపేందుకు సిద్ధంగా ఉన్నారని, భారీ మెజారిటీతో ఆయన గెలవడం తథ్యమని పార్టీ నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కసుకుర్తి బాబ్జి, బలుసు జితేంద్ర, దుర్గాప్రసాద్, కోటప్రోలు నాగు, కిషోర్ నాయుడు, శంకర్, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామివారి బ్రహ్మోత్సవాలు

నందిగామ, మే 9, మేజర్ న్యూస్: పట్టణంలో నెహ్రు నగర్ లో గల శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం ఎదుర్కోలు ఉత్సవం ఘనంగా జరిగాయి నందిగామ నెహ్రూ నగర్ భక్తబృందం



ఆధ్వర్యంలో కోలాటం ఏర్పాటు చేశారు. స్వామివారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించిన వైభవంగాప్రధాన అర్చకులు యోగానంద చార్యులు శ్రీనివాస అనంతచార్యులు శశి కృష్ణ మరియు ఫణి నిర్వహించారు. అనంతరం భారీ అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ చైర్మన్ నకిరికంటీ విశ్వేశ్వర రావు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కేదార్నాథ్ శర్మ కొల్లూరు వెంకటేశ్వరరావు మరియు ఇతర కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భక్తులకు ఘనంగా అన్నదాన ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# డ్వాక్రా మహిళలకు టోకరా గుర్తే ఉంది- ఎమ్మెల్యే అనిల్ కుమార్

మొవ్వ మేజర్ న్యూస్: 2014 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు బేషరతుగా డ్వాక్రా రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చిన చంద్రబాబు అధికారంలోకి వచ్చాక డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు రుణమాఫీ చేయకుండా టోకరా వేసిన విషయం రాష్ట్ర ప్రజలకు



గుర్తే ఉందని స్థానిక శాసనసభ్యులు, పామర్రు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కైలే అనిల్ కుమార్ అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని అయ్యంకి, పెడసనగల్లు, బట్ల పెనుమర్రు, బార్లపూడి, కోసూరు, పాలంకిపాడు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి అనిల్ కుమార్ ఓట్లను అభ్యర్థించారు. ఆయా గ్రామాల్లో అనిల్ కుమార్ కు మహిళలు హారతులు ఇచ్చి బ్రాహ్మ రథం పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టినటువంటి అంశాల్లో 99 శాతం తూచా తప్పకుండా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుంది అన్నారు. మేనిఫెస్టో అంటే ఒక బైబిలు, ఖురాన్, ఒక భగవద్గీతగా భావించి అమలు జరిపిన చరిత్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. ఎన్నికల్లో కుప్పలు తెప్పలుగా హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చేందుకు కూటమి కుటిలయత్నం చేస్తుందని కూటమి కుట్రలకు బలి కావద్దని పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరలా తిరిగి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. 2014 ఎన్నికల్లో 650 హామీలతో మేనిఫెస్టో ప్రవేశపెట్టిన తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో అమలుచేయకుండా తుంగలో తొక్కి రాష్ట్రంలోని అన్ని వర్గాలను మోసం చేశారని విమర్శించారు. అబద్దాల



కూటమిని నమ్మొద్దని, రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాలు దళిత గిరిజన మైనార్టీ వర్గాలు సుభిక్షంగా ఉండాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావాలని, ఆ దిశలో మీరందరూ అడుగులు అడుగులు వేసి ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని అనిల్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు.

# తెలుగుదేశం అధికారంలోకి వస్తేనే సంక్షేమం అభివృద్ధి

## మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన

గన్నవరం,మే 9, మేజర్ న్యూస్:తెలుగుదేశం అధికారంలోకి వస్తేనే సంక్షేమం అభివృద్ధి సమానంగా ముందడుగు వేస్తాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గన్నవరం నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు గన్నవరం నియోజకవర్గంలో గన్నవరం మండలం తెంపల్లి, బల్లిపర్రు గ్రామం లో గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి విజయాన్ని కోరుతూ ఎన్నికల ప్రచార కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న వస్తాడు సంక్షేమ పథకాలు అన్ని అమలు పరుస్తాడు పన్నులన్నీ తగ్గించేస్తాడు అంటే జగన్ వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయడం మానేసి పన్నులనుమాత్రం సామాన్యులపై బాధడన్నారు 99 శాతం మేనిఫెస్టోను అమలు చేసామంటూ వస్తున్న అధికార పార్టీ నాయకులను ఒక్కటి అడగండి అని మీరు ఇచ్చిన మధ్య నిషేధం హామీ ఏమయింది, సిపిఎస్ రద్దు ఎందుకు చేయలేదు అని ప్రశ్నించమన్నారు. చదువుతున్న పిల్లలకు అమ్మఒడి ఇస్తానన్నాడు కానీ ఒక్కరికి మాత్రమే ఇచ్చాడు ఎందుకని ప్రశ్నించండి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక తల్లికి వందనం కింద చదువుకున్న ప్రతి పిల్లవాడికి 15000 ఇస్తాడని అదేవిధంగా వృద్ధులకు పింఛన్ 4 వేలకు పెంచి తీరుతామని చంద్రబాబు భవిష్యత్తుకు గ్యారెంటీలో హామీ ఇచ్చారన్నారు అదేవిధంగా ఆడపడుచులకు 18 సంవత్సరాలు నిండిన వారికి నెలకు 1500 ఇవ్వడంతోపాటు యువగళం నిధి కింద నిరుద్యోగులకు నెలకు 3000 నిరుద్యోగ భృతిని సైతం అందిస్తామని ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలు నిరుద్యోగులకు అందిస్తామన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామాల ప్రజలు నాయకులు అభిమానులు సోదర సోదరీమణులు పాల్గొనడం జరిగింది.



# FORMAT C-1

(FOR CONDIDATE TO PUBLISH IN NEWSPAPERS . TV)

**Declaration about criminal cases:**

(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Superme Court in W.P Civil_) No. 536 of 2011 ( Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr)

Name and address of Candidate: GOLLU KRISHNA s/o Seetharamaiah,

D.NO. 3-114, AMPAPURAM SIVARU, A
SEETARAMPURAM, TELAPROLU POST AND
BAPULAPADU MADNDAL, KRISHNA DISTRICT 521109.

Name of the Political Party : INDIAN NATIONAL CONGRESS PARTY (INC)

Name of the Election : LOCK SABHA ELECTIONS 2024

NAME OF Constituency : 11 MACHILIPANAM PARLAMENT CONSTITUENCY

I, Gollu Krishna, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) Pending Criminal Cases.

| Sl.No. | Name of the Court | Case No. and Dated | Status of Cases | Section (s) of Acts Concerned and brief description of Offence (s) |
|---|---|---|---|---|
| 1 | IV th addl.chief metro politan magistrate vijayawada | cc.no:4280/2020 | Pending | 188,171 of I.P.C, which are pending before the court of law |
| 2 | XX ACMM-secundrabad | cc.no: 718/2018 | Pending | 138 of N.I act |
| 3 | XVIII ACMM , secundrabad | cc.no: 153/2019 | Pending | 138 of N.I act |
| 4 | JFCM court Movva | cc.no: 546/2021 | Pending | 138 of N.I Act |
| 5 | II nd Addl.Judicial 1st class magistrate Kadapa | cc.no: 423/2017 | Pending | 138 of N.I Act |
| 6 | II nd Addl.Judicial 1st class magistrate Kadapa | cc.no:535/2016 | Pending | 138 of N.I Act |
| | | | | |

(B): Details about cases of conviction for criminal offences:

| Sl.No. | Name of the Court & Date (s) of Order(s) | Description of Offence(s) & Punishment Imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| 1 | cc.no: 423/2017 II nd Addl. Judicial 1st class magistrate Kadapa | 138 of N I ACT Sentenced him with simple imprisonment for a 1 year and also sentenced to pay fine of Rs.9-lakhs for cheque as compensation | PENDING IN HIGH COURT AMARAVATHI |
| 2 | CC.535/2016 II nd Addl. Judicial 1st class magistrate Kadapa | 138 OF N.I ACT Sentenced with imprisonment for a period of 1 year and to pay fine of 15 lakhs as compensation and also as cheque amount | PENDING IN HIGH COURT AMARAVATHI. |

Signature
:GOLLU KRISHNA

## దేవినేని అవినాష్ కుటుంబ సభ్యుల ప్రచారం

విజయవాడ తూర్పు ,మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రచారంలో భాగంగా బుదవారం తూర్పు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ కుటుంబ సభ్యులు నియోజకవర్గ పరిధిలోని 6,14 డివిజన్ లలో దేవినేని సుధీర, 2,11



డివిజన్ లలో దేవినేని క్రాంతి,8వ డివిజన్ లో కోగంటి సింధు.3వ డివిజన్ లో కేశినేని హైమ,వేగే నందిత వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటి ఇంటి కి వెళ్లి వారికీ సంక్షేమం,అభివృద్ధి గురించి వివరించి,ఎమ్.పి మరియు ఎమ్మెల్యే ఓట్లు ఫ్యాన్ గుర్తుకే వెయ్యాలని అబ్యర్ధించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నిర్మలాకుమారి, ప్రవల్లిక, అమర్నాధ్, సాంబయ్య,డివిజన్ ఇంచార్జ్ లు జయ ప్రకాష్,బాబీ,డివిజన్ అధ్యక్షులు,వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిహెచ్‌డి పరిశోధనా గ్రంథంకు పుస్తక రూపం

### ఆవిష్కరించిన కెయూ ఉపకులపతి ఆచార్య జ్ఞానమణి

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : మహా భారతం గ్రంథం కాలానుగుణంగా రూపాంతరం చేసుకుంటూ సమాజంలో చైతన్యం తీసుకువస్తుంది అనే కోణం లో పరిశోధన చేయడం అభినందనీయము అని కృష్ణా విశ్వవిద్యాలయం



ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి ప్రశంసించారు. కృష్ణా విశ్వవిద్యాలయం పరిశోధనా విద్యార్థి, వి ఆర్ సిద్దార్థ ఇంజినీరింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డా విష్ణు వందనా దేవి పుస్తక రూపం లోకి తీసుకు వచ్చిన 'కథన రూపాంతరాలు – మహాభారతం యొక్క సాంస్కృతిక పునశ్చరణ ల అన్వేషణ 'తన పరిశోధనా గ్రంథం ను ఉపకులపతి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భముగా రచయిత ప్రయత్నాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పరిశోధనను పర్యవేక్షించిన ఆచార్య ఎన్ ఉష, రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు, ఆంగ్ల విభాగం ఆచార్యులు ఈ దీలిప్ తదితరులు పాల్గొన్నారు.

## పోలాటి తిప్ప ఎన్నికల ప్రచారంలో కొల్లు రవీంద్ర

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : మచిలీపట్నం పోలాటి తిప్ప గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొల్లు రవీంద్ర.ఈసందర్భంగా పోలాటి తిప్ప గ్రామ ప్రజలు



గజమాలలు మంగళహారతులతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలసౌరి తనయుడు అనుదీప్ పాల్గొన్నారు.



# వైకాపా అరాచక పాలనను అంతమొందించండి

**-ఏపీ అభివృద్ధికి, పేదల సంక్షేమాని కి సైకిల్ గుర్తుకు ఓటేయండి.**

**-మైలవరం తెలుగుదేశం పార్టీ మహాకూటమి అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్**

జి.కొండూరు, మేజర్ న్యూస్:వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అరాచక పాలనను అంతమొందించడానికి అందరూ సైకిల్ గుర్తుకు ఓట్లు వేయాలని మైలవరం తెలుగుదేశం పార్టీ మహాకూటమి అభ్యర్థి వసంత వెంకటకృష్ణ ప్రసాద్ పిలుపు నిచ్చారు.జి.కొండూరు మండలం కవులూరు గ్రామంలో ఆయన గురువారం సాయంత్రం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆయనతోపాటు మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహన్ రావు (గాంధీ) కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వసంత కృష్ణప్రసాద్ గారు మాట్లాడుతూ ఏపీలో పేదల సంక్షేమం, అభివృద్ధిని కొనసాగించాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ఎన్నో విషయాల్లో మాట తప్పి మడమ తిప్పారని దీనివల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధోగతి పాలైందన్నారు.

వైసీపీ పాలనలో ఎన్నో విషయాల్లో విధానపరమైన లోపాల వల్ల యువత భవిష్యత్తు నిర్వీర్యమైంద న్నారు. సంక్షేమంతో కూడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఎన్డీయే కూటమితోనే సాధ్యమన్నారు. ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని సర్వ నాశనం చేశారని, దీనివల్ల ఎంతో మంది భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కరవైందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసంఘటితరంగ కార్మికుల పొట్ట కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.



రాజధాని విషయంలో నేను ఇల్లు, ఆఫీస్ ఎక్కడ కట్టుకున్నానని చెప్పి, దీనిపై అసెంబ్లీలో కూడా ప్రస్తావించి సీఎం మాట తప్పారన్నారు. రాజ ధానిని ఎందుకు మూడు ముక్కలు చేస్తున్నా రనటానికి సరైన కారణం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పరిశ్రమలు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ఎవరు ముందుకు రావడం లేదన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా విద్యుత్ చార్జీలు విపరీ తంగా ఉండటంతో ఒకవేళ పరిశ్రమలు పెట్టిన ప్పటికీ నష్టాలతో మూతపడే అవకాశాలు ఎక్కువ గా ఉన్నందున ఏపీకి పెట్టుబడులు లేవన్నారు. దీనివల్ల నిరుద్యోగ యువత యువత పెరిగింద న్నారు.ఏపీలో ఉన్నత చదువులు చదివిన ఎందరో యువకులు కూలి పనులకు వెళ్తున్నారని కొంత మందికి ఆపనులు కూడా లభించడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటూ అందరి భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్నా రన్నారు.మద్యం, ఇసుక, ఇతర నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి నట్లు పేర్కొన్నారు. ఇసుకను కిలోల లెక్కన అమ్ము తున్నారన్నారు. ఇసుక లభించకుండా కృత్రిమ కొరత సృష్టించి, తర్వాత ఇసుక ధరలను విపరీ తంగా పెంచారన్నారు. దీనివల్ల నిర్మాణరంగం కుదేలై తాపీ కార్మికులు, దీనిపైనే ఆధారపడి జీవించే ఎన్నో కుటుంబాలకు జీవనోపాధి లేదన్నారు.వైకాపా ప్రభుత్వం చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయకుండా ఈ ప్రాంతానికి పూర్తిగా అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మైలవరం నియోజక వర్గం అభివృద్ధికి ఒక రూపాయి కూడా నిధులు ఇవ్వలేదన్నారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీల కూటమిని గెలిపించడానికి ప్రతి ఒక్కరూ యుద్ధంలో సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

## జగన్ మీద నమ్మకమే ప్రజలను ముందుకు నడిపించింది

**వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్**

విజయవాడ తూర్పు ,మేజర్న్యూస్: ఎన్నికల ప్రచారంలో భాగంగా తూర్పు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ రోడ్ షో నిర్వహించారు.ఈసందర్భంగా అవినాష్ మాట్లాడుతూ జగన్ మిద నమ్మకమే ప్రజలను ముందుకు నడిపించిందన్నారు.మోపిదేవి వెంకట రమణ గతంలో



ఇక్కడ ప్రచారం చేశారు. కార్పొరేటర్లు భారీ మెజారిటీతో గెలిచారు.ఇప్పుడు కూడా అదే రిపీట్ అవుతుంది.స్థానిక ప్రజల ఇళ్ళ పట్టాలు రిజిస్ట్రేషన్ సమస్య పరిష్కారం చేస్తున్నామన్నారు.రానున్న రోజుల్లో ఇళ్ళ పట్టాలు రిజిస్ట్రేషన్ కి జి ఓ వచ్చిందని తెలిపారు.రీటైనింగ్ వాల్ నిర్మాణం తో పాటు,650 కోట్ల అభివృద్ధి పనులు నియోజకవర్గంలో చేశామని ఆయన వివరించారు.స్థానిక ఎంఎల్ఏ గద్దె రామ్మోహన్ షో మాష్టర్ అని ఎద్దేవా చేశారు. నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేశారని,ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేయలేకపోయాడని ఆరోపించారు.మీ బిడ్డగా నాకు ఒక్క అవకాశం ఇవ్వండి మీకుటుంబంలో ఒకడిగా ఉంటూ సేవ చేసుకుంటానని హామీఇచ్చారు.

## ప్రజల నుండి అపూర్వమైన స్వాగతం లభిస్తుంది

**-వెల్లంపల్లి శ్రీ వాణి**

**- డిప్యూటీ మేయర్ అవుతూ శ్రీ శైలజ రెడ్డి కలిసి 58వ డివిజన్ తోట వారి వీధిలో పర్యటన.**

విజయవాడ సెంట్రల్,మేజర్న్యూస్:58వ. డివిజన్ చంద్ర అపార్ట్మెంట్స్ తోట వారి వీధి ప్రాంత పర్యటనలో ప్రజల నుండి అపూర్వమైన స్వాగతం



లభిస్తుందని సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వెల్లంపల్లి శ్రీనివాసరావు సతీమణి వెల్లంపల్లి శ్రీవాణి అన్నారు. వైఎస్ఆర్సిపి సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వెల్లంపల్లి శ్రీనివాస్ రావును గెలిపించాలని కోరుతూ తోట వారి వీధిలో గురువారం సాయంత్రం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డిప్యూటీ మేయర్ అవుతూ శ్రీశైలజా రెడ్డి కలిసి చంద్రకళ అపార్ట్మెంట్స్ తోట వారి వీధి పరిసర ప్రాంతాలలో ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు. 58వ డివిజన్లో మునుపెన్నడు లేని విధంగా అభివృద్ధి విషయంలో నూతన పుంతలు తొక్కుతుందని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో చక్రాల శోభన్ సుభాని శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 8 వ డివిజన్ లో క్రాంతి ఎన్నికల ప్రచారం

విజయవాడ కృష్ణలంక , మేజర్ న్యూస్ :విజయవాడ తూర్పు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ సోదరీ క్రాంతి కుటుంబ సభ్యులు నియోజకవర్గ పరిధిలోని 6,14 డివిజన్ లలో దేవినేని సుధీర, 2,11 డివిజన్



లలో దేవినేని క్రాంతి,8వ డివిజన్ లో కోగంటి సింధు.3వ డివిజన్ లో కేశినేని హైమ,వేగే నందిత వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటి ఇంటి కి వెళ్లి వారికీ సంక్షేమం,అభివృద్ధి గురించి వివరించి,ఎమ్.పి మరియు ఎమ్మెల్యే ఓట్లు ఫ్యాన్ గుర్తుకే వెయ్యాలని అబ్యర్ధించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నిర్మలాకుమారి, ప్రవల్లిక, అమర్నాధ్, సాంబయ్య,డివిజన్ ఇంచార్జ్ లు జయ ప్రకాష్,బాబీ,డివిజన్ అధ్యక్షులు,వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుడివాడ వైఎస్ఆర్సిపిలో కొనసాగుతున్న చేరికలు

**-5వవార్డు టిడిపి,జనసేన యువత పార్టీలో చేరిక**

**-పార్టీ కండువాలు కప్పి వైసీపీలోకి ఆహ్వానించిన కొడాలి చిన్ని, గొర్ల శ్రీను**

గుడివాడ,మేజర్న్యూస్: గుడివాడ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో వెల్లువలా చేరికలు కొనసాగుతున్నాయి. ఏలూరు రోడ్డులోని పార్టీ కార్యాలయంలో



నిర్వహించిన కార్యక్రమంలో గుడివాడ ఐదో వార్డుకు చెందిన టిడిపి.... జనసేన యువత.... వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కొడాలి చిన్ని.... పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను యువతకు పార్టీ కండువాలు కప్పి వైసీపీలోకి ఆహ్వానించారు. గుడివాడ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కొడాలి నాని చేస్తున్న కృషి.... పేద వర్గాల సంక్షేమానికి సీఎం జగన్ చేస్తున్న మంచి పనులు నచ్చి తాము వైసీపీలో చేరామని పార్టీల చేరిన యువత పేరుకున్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను మాట్లాడుతూ ఫ్యాన్ కు ఓటేస్తేనే రాష్ట్రంలో అక్క చెల్లెమ్మల రాజ్యం కొనసాగుతుందని.. ఫ్యాన్ కు ఓటేస్తేనే.. లంచాలు వివక్ష లేకుండా పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఓటు వేసే ముందు ప్రతి ఒక్కరు ఆలోచన చెయ్యాలని,ఎన్ని అడ్డంకులు వచ్చిన పేద వర్గాల ఉన్నతికి సీఎం జగన్ చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. అన్ని వర్గాలకు మంచి చేస్తున్న సీఎం జగన్ నాయకత్వానికి ప్రతి ఒక్కరు మద్దతు తెలుపుతూ... తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై నొక్కాలని గొర్ల శ్రీను పిలుపునిచ్చారు. ఎన్నికల అనంతరం దేశాన్ని వదిలి వెళ్ళిపోయే వ్యక్తులకు ఓట్లు వేయడం వల్ల ఉపయోగం ఏమి ఉండదని.... నిత్యం ప్రజల కోసం కష్టపడే కొడాలి నాని అఖండ మెజార్టీతో గెలిపించి గుడివాడ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రజానీకానికి గొర్ల శ్రీను పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ చింతల భాస్కరరావు, పార్టీ నాయకులు ఆంజనేయ ప్రసాద్, తదితర నాయకులు పాల్గొనగా, ఐదవ వార్డు యువత గంట కుమార్, వెంపల గోపాల్ ఆధ్వర్యంలో లక్ష పతుల శివ శేఖర్, శొంఠి రాంబాబు, నాగరాజు, లీలా కుమార్, సతీష్, సురేష్ అంకెం, మహేష్, శ్యామ్, శ్రీను, అద్దంకి భార్గవ్ తదితర యువకులు వైసీపీలో చేరిన వారిలో ఉన్నారు.

# జగ్గయ్యపేటను అన్ని విధాలుగా అభివృద్ధి చేశా: ఉదయభాను

**-పేదల సంక్షేమాన్ని అడ్డుకున్న మోసగాడు చంద్రబాబు: సామినేని**

**-10వేల కోట్ల రూపాయల నిధులు జమ కాకుండా కుట్ర**

**-కూటమి గెలవకూడదని కోరుకుంటున్న ప్రజలు**

జగ్గయ్యపేట, మే 9 , మేజర్ న్యూస్ :ముచ్చింతాల, ఆళ్ళురుపాడు, పోలంపల్లి గ్రామాల నందు రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు చైర్మన్ తాతినేని పద్మావతి, డాక్టర్ నూరి పర్వీన్ (10రూ డాక్టర్)పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమాన్ని తెలియపరుస్తూ అలాగే నియోజకవర్గంలో తను చేసిన అభివృద్ధిని వివరిస్తూ మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ప్రతి ఒక్కరికి మంచి చేశారని అన్నారు. ఆయన సహకారంతో జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని చెప్పారు. పోలంపల్లి నుండి తెలంగాణ రాష్ట్రం చిన్నమండవ వరకు కోటి రూపాయలు వ్యయంతో రోడ్డు నిర్మించడం జరిగిందన్నారు. నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. నేడు పేదలకు ఇచ్చే సంక్షేమన్ని ఎన్నికల కమిషన్ అడ్డుపెట్టుకొని చంద్రబాబు అడ్డుకున్నాడని అన్నారు. పదివేల కోట్ల రూపాయలకు పైగా ప్రజలకు అందించే సంక్షేమాన్ని పేదలకు అందనివ్వకుండా కుట్ర చేశాడని చెప్పారు. పేదలన్న - సంక్షేమమన్న టిడిపి అధినేత చంద్రబాబుకు కడుపు మంట అని అన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ ఓటు ద్వారా చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.





# ఉత్సాహంగా పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) ఎన్నికల ప్రచారం

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : వైఎస్సార్ ఆసరా, విద్యా దీవెన, ఇన్ పుట్ సబ్సిడీ, చేయూత, ఈబీసీ నేస్తం.. వంటి సంక్షేమ పథకాల చెల్లింపులు చివరి దశలో ఎన్నికల కోడ్ కారణంగా లబ్ధిదారులకు నిలిచిపోయాయిని, కోడ్ కారణంగా అని చెప్పడం కంటే టీడీపీ బ్యాడ్ కారణంగా అని చెప్పడం సరైన మాటని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) పేర్కొన్నారు. గురువారం ఆయన మచిలీ పట్నం మండలపరిధిలోని కర అగ్రహారం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో ఎంతో ఉత్సా



హంగా పాల్గొన్నారు. పెద,చిన కరఅగ్రహారం, మేకావారిపాలెం గ్రామాలలో ప్రజలుపెద్ద ఎత్తున స్వాగతం పలికారు. మహిళలు ఆయనకు మంగళ



హారతులు ఇచ్చి శుభాశీస్సులు తెలిపారు. జగనన్న ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) పలువురు రైతులతో మాట్లాడుతూ, వ్యవసాయం దండగ అనే గత పరిస్థితులను సమూలంగా మార్చి వ్యవసాయాన్ని పండుగ చేసి రైతన్నలకు అడుగడుగునా వెన్నుదన్నుగా నిలుస్తూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నిలిచారన్నారు. ఎన్నికల కమిషన్ కి ఫిర్యాదులు చేయడం ద్వారా చంద్రబాబు లబ్ధిదారులపై కక్ష తీర్చుకుంటున్నారు. టీడీపీ మోకాలడ్డడం వల్లే ఈ పథకాల చెల్లింపులు చివరి దశలో కొందరికి ఆగిపోయాయిన్నారు. దీంతో అధికారులు కేంద్ర ఎన్నికల సంఘాన్ని అనుమతి కోరారని అక్కడ కూడా అనుమతి రాకుండా టీడీపీ అడ్డుపుల్లలు వేసిందన్నారు. అందుకే ఇప్పటి వరకు అనుమతులు రాలేద, డీబీటీ చెల్లింపులు పూర్తి కాలేదనిపేర్ని కృష్ణమూర్తి (కిట్టు) తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్ లు, పంచాయతీ బోర్డు సభ్యులు వైసీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్ట్రాంగ్ రూములు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలు పరిశీలన

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గురువారం ఎన్నికల కౌంటింగ్ కేంద్రం కృష్ణా విశ్వవిద్యాలయం సందర్శించి వివిధ నియోజకవర్గాల స్ట్రాంగ్ రూములు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలు పరిశీలించారు. కృష్ణ విశ్వవిద్యాలయంలో వివిధ అసెంబ్లీ



నియోజకవర్గాలకు కేటాయించిన స్ట్రాంగ్ రూములలో పోలింగ్ అనంతరం ఈవీఎంలు భద్రపరిచేందుకు అసెంబ్లీల వారీగా వేరువేరు మార్గాలు ఏర్పాటుకు అవసరమైన బార్కేడింగ్ పనులు కలెక్టర్ పరిశీలించారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించి పార్లమెంటు, అసెంబ్లీ ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసి, వీటన్నిటిని అనుసంధానించి, అభ్యర్థులు వారి ప్రతినిధులు పరిశీలించేందుకు సీసీటీవీలు డిస్ప్లే రూములు పార్లమెంటు, అసెంబ్లీలకు వేరు వేరుగా ఏర్పాటు చేయాలన్నారు. వివిధ నియోజకవర్గాల పరిశీలకులకుల కోసం కేటాయించిన రూములలో టీవీలు, అవసరమైన కమ్యూనికేషన్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, వీరి కోసం ఏర్పాటు చేసిన టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. పోలింగ్ అనంతరం వచ్చే వాహనాలు పార్కింగ్ స్థలాల్లో వర్షం కారణంగా ఇబ్బందులు ఏర్పడకుండా క్వారీ డస్ట్ తో పటిష్టపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి లు జి.వెంకటేశ్వరరావు, ఎస్డిడి ప్రసాద్, ఏడి సర్వే మనిషా త్రిపాఠి, పంచాయతీరాజ్ ఎస్ఈ విజయకుమారి, ఆర్ అండ్ బి ఈఈ కే శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# టిడిపి తీర్థం పుచ్చుకున్న నూకల సాంబ

### తాతయ్య సమక్షంలో టిడిపిలో చేరిక

జగ్గయ్యపేట, మే 9, మేజర్ న్యూస్ : 19 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ నూకల సాంబ అధికార వైయస్సార్ పార్టీని వీడి శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, శ్రీరామ్ సుబ్బారావు, నూకల కుమార్ రాజా,ఫతవుల్లా సమక్షంలోటిడిపిలో చేరారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్



రాజా ఇంటి వద్ద నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూముస్లింల ద్రోహి జగన్మోహన్ రెడ్డి అని ముస్లింల కోసం కొత్తగా ఒక్క పథకం కూడా పెట్టకుండా ముస్లింల కోసం పెట్టిన రంజాన్ తోఫా తో సహా 10 పథకాలను రద్దు చేశారని, ఇమామ్ మూజనులకు 15000 రూపాయలు ఇస్తానని చెప్పి మోసం చేశారని,ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు చేస్తానని వాగ్దానం ఇచ్చి దాని ఊసే లేదని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం లో పట్టణంలో ముస్లింలకు మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇచ్చిందని తెలిపారు. అధికారంలో ఉన్న లేకపోయినా శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య సొంత ఖర్చులతో ఈద్గాలో రెండు బోర్లు వేయించారు. అదేవిధంగా గుసుల్ ఖానా ఏర్పాటు చేయడం జరిగిందని, పేద ముస్లింలకు ఎవరైనా వారి దగ్గరకు వచ్చి సహాయం కోరితే కాదనకుండా చేసింది శ్రీరామ్ కుటుంబ సభ్యులు మాత్రమేనని అన్నారు. విజ్ఞత కలిగిన ముస్లింలందరూ ఆలోచించి తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేయుచున్న శ్రీరాం రాజగోపాల్ తాతయ్య గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మహిళలు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాపు,తూర్పు కాపు ఆత్మీయ సమావేశంలో జోగి రమేష్

తాడిగడప,మేజర్‌న్యూస్:పట్టణంలోని పోరంకిలో ఉన్న పద్మావతి పరిణయం హాల్ నందు కాపు సంఘాల వారి ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్ పాల్గన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన మంచిని



వివరిస్తూ, జగనన్నకు మాకు మద్దతుగా ఉండాలని కోరారు. అనంతరం నియోజకవర్గంలోని పలువురు టిడిపి, జనసేన నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జరిగాయి. వారందరికీ జోగి రమేష్ పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు, కాపు సోదరీ సోదరీమణులు,తదితరులు పాల్గొన్నారు.

## మొండితోక బ్రదర్స్ హయాంలోనే పట్టణ అభివృద్ధి

నందిగామ, మే 9, మేజర్ న్యూస్: పట్టణంలో స్థానిక 6వ వార్డులో డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు ని శాసన సభ్యులుగా విజయాన్ని కాంక్షిస్తూ మరియు కేసినేని నాని ని పార్లమెంటు సభ్యులుగా భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరుతూ రాష్ట్రానికి సంబంధించిన మేనిఫెస్టో, అలాగే నందిగామ కు సంబంధించిన లోకల్ మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను ఇంటింటికి ప్రచారం చేస్తూ కరపత్రాలను అందించారు. ప్రజలను చైతన్యపరిచే విధంగా ప్రచారం చేస్తూ నందిగామ నవ నందిగామగా మారుతూ కొనసాగుతున్న అభివృద్ధిని సహకరించవలసినదిగా ఇంటింటికి ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి వైసిపికి ఓటేయాలని తెలిపారు.



ప్రతిపక్షాల అమలు కానీ హామీలను, మాయమాటలను, దొంగ మేనిఫెస్టోలను నమ్మవద్దని ముమ్మరంగా ప్రచారం చేస్తూ ప్రజల్లోకి దూసుకుపోతున్న స్థానిక నాయకులు ఆరో వార్డు కౌన్సిలర్ (కట్టప్ప) యాకూబ్ అలీ మరియు ముస్లిం చైతన్య వేదిక అధ్యక్షులు వైసిపి నాయకులు దుబాయ్ కరిముల్లా వారి కుటుంబ సభ్యులు పట్టణ మైనారిటీసెల్ ప్రధాన కార్యదర్శి మున్నా, టిఎల్ఎఫ్ బండారు విజయలక్ష్మి, దుర్గ, వైసిపి నాయకులు కార్యకర్తలు యువత పెద్ద ఎత్తున పాల్గొని ప్రచార కార్యక్రమం జయప్రదం చేసినారు. ఈ కార్యక్రమంలో జై జగన్ జై జై జగన్ అంటూ నినాదాలతో ప్రచారం కొనసాగింది. ప్రజల నుంచి మంచి స్పందన మద్దతు లభించిందని నాయకులు తెలిపారు.

# తెదేపా సూపర్ సిక్స్ పథకాలతో ఆర్థిక భరోసా-యార్లగడ్డ జ్ఞానేశ్వరి

గన్నవరం,(ఉంగుటూరు),మే9,మేజర్‌న్యూస్:గన్నవరం నియోజకవర్గం జనసేన, బిజెపి పార్టీలు బలపరచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు గెలుపును కాంక్షిస్తూ, ఉంగుటూరు మండలం, ఉంగుటూరు గ్రామంలో గ్రామ టిడిపి కమిటీ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మూడు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గన్నవరం నియోజకవర్గం జనసేన, బిజెపి పార్టీలు బలపరచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు సతీమణి యార్లగడ్డ జ్ఞానేశ్వరి మాట్లాడుతూ మోసకార సంక్షేమం అమలు చేస్తూ అన్ని ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై తీవ్రమైన భారం మోపిన ఘనత వైసీపీకే దక్కుతుందని అన్నారు. ఈ పరిస్థితిలో నిరుపేదలకు, మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు పెరిగిన ధరల భారం నుండి ఉపశమనం కలిగే విధంగా రూపకల్పన చేశారని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఒక్కరికీ సూపర్ సిక్స్ పథకాలు అందుతాయని భరోసానిచ్చారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి యార్లగడ్డ వెంకట్రావును, గాజు గ్లాసు గుర్తుకు ఓటువేసి బందరు పార్లమెంటు కూటమి అభ్యర్థి బాలశౌరిని అఖండమైన మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు గ్రామ సర్పంచ్ కాటూరి వర ప్రసాద్, పార్టీ నాయకులు ఈడ్పుగంటి కృష్ణ మూర్తి, గరిమెళ్ళ అనుషా, గొల్లి శంకర రావు, మారడ పాపరావు, ఈడ్పుగంటి అనంత లక్ష్మీ, దేవర ఆదినారాయణ, దొడ్డి పాపరవు, తవిట నాయుడు, శిలంకి చందు, దాసరి నాగరాజు, సింగిరెడ్డి చంద్రిగా, సీత, టిడిపి, జనసేన, బిజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించుటకు సెక్టార్ అధికారులు కీలకం

**-సాధారణ ఎన్నికలకు సంబంధించి శిక్షణ**

**-జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : జిల్లాలో పోలింగ్ ప్రక్రియ సజావుగా, సక్రమంగా నిర్వహించుటకు సెక్టార్ అధికారులు కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. సాధారణ ఎన్నికలకు సంబంధించి గురువారం స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో సెక్టార్ అధికారులకు, ఏఎల్ ఎంటి లకు జిల్లా స్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ జిల్లాలో పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు ప్రీసైడింగ్ అధికారులకు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు, సెక్టార్ అధికారులకు ఇప్పటికే రెండు మూడు దఫాలుగా శిక్షణ ఇచ్చామన్నారు. ఈవీఎం మేనేజ్మెంట్ సిస్టం గురించి, ఈవీఎం ఎర్రర్స్, రీప్లేస్మెంట్ ప్రోటోకాల్ గురించి క్షుణ్ణంగా అర్థం చేసుకుని బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, తద్వారా ఈవీఎంలు మొరాయించాయనే మాట రాకుండా పోలింగ్ సక్రమంగా జరిగేలా కృషి చేయాలన్నారు. శిక్షణ కార్యక్రమంలో చెప్పిన విషయాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి మండలంలో ఏఎల్ఎంటిలను ఏర్పాటు చేస్తున్నట్లు, వీరు ప్రిసైడింగ్ అధికారులతో కలిసి



సెక్టార్ అధికారులు ఒకే జట్టుగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. పోల్ డే మేనేజ్మెంట్ సిస్టం గురించి ప్రత్యేక వెబ్ పేజ్ రూపొందించినట్లు, దీని ద్వారా పోలింగ్ సంబంధించి ప్రతి స్టెప్ అప్డేట్ చేయవలసి ఉంటుందన్నారు. వేసవి కాబట్టి ఉదయం 10 గంటలలోపు, మధ్యాహ్నం నాలుగు గంటల తర్వాత ఎక్కువగా పోలింగ్ జరిగే అవకాశం ఉందన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో విద్యుత్ సౌకర్యం, తగినంత లైటింగ్ ఉండేలా ముందుగా తనిఖీ చేసుకోవాలన్నారు. ఈసీ నిబంధనలు అనుసరించి ప్రణాళికా బద్దంగా పోలింగ్ జరుపుటకు కృషి చేయాలన్నారు. ప్రిసైడింగ్ అధికారులకు మార్గదర్శకంగా ఉండి ఎన్నికలు సక్రమంగా సజావుగా నిర్వహించుటకు కృషి చేయాలని సెక్టార్ అధికారులకు సూచించారు. తొలుత డిఆర్ఓ కె చంద్రశేఖర రావు మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియలో ఈవీఎంలు ఎంత ముఖ్యమో రిపోర్టింగ్ కూడా అంతే ముఖ్యం అన్నారు. కావున ప్రతి ఫారం కరెక్ట్ సమాచారంతో నింపుటలో అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ నోడల్ అధికారి మురళీ కిషోర్, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి జడ్పీ సీఈవో ఆనందకుమార్, ఎన్నికల విభాగం సమన్వయ అధికారి దుర్గా కిషోర్ మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

## అసెంబ్లీ లో భువనేశ్వరిని నేనేం అనలేదు: వల్లభనేని



గన్నవరం,మే9,మేజర్ న్యూస్:చంద్రబాబు సతీమణి భువనేశ్వరి గురించి అసెంబ్లీలో తాను ఏమీ అనలేదని గన్నవరం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీ స్పష్టం చేశారు. అసలు ఆ రోజు తాను అసెంబ్లీలోనే లేనని.. పంజాబ్లో ఉన్నానని చెప్పారు.చంద్రబాబు చేస్తున్న గోబెల్స్ ప్రచారాన్ని నమ్మి పవన్ తనపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఎన్టీ రామారావు, సోనియా గాంధీపైనా అనుచిత వ్యాఖ్యలు చేసిన చరిత్ర చంద్రబాబుది అని దుయ్య బట్టారు.

## అరుంధతి కాలనీకి చెందిన13 కుటుంబాల వారు

# వైసీపీని వీడీ టిడిపిలో చేరిక

కంచికచర్ల మే 9,మేజర్‌న్యూస్: కంచికచర్ల స్థానిక అరుంధతికాలనీకి చెందిన మాజీ వార్డ్ మెంబర్స్ తో సహా వైసిపి చెందిన 13 కుటుంబాల వారు టిడిపి నాయకులు శేషం కనకరత్నం ఆధ్వర్యంలో స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో గురువారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా పార్టీకి లోకి చేరిన వారు మాజీ వార్డు మెంబర్ జల్లి యేసేబు జల్లి విల్సన్ చిట్టెమ్మ గొర్రెపాటి మారయ్య చావల శ్రీను వెంకట కుమార్ శివరామకృష్ణ



కిరణ్ వేమవరపు ఏసోబు మిషన్ జాకబ్ పత్తిపాటి స్వామి అయిలపోగు అజయ్ వేల్పుల పవన్ గొర్రెపాటి రిషి తోటపల్లి క్రాంతి కుమార్ వీరికి టిడిపి మండలపార్టీ అధ్యక్షులు కోగంటి బాబు సీనియర్ టిడిపి నాయకులు నన్నపనేని నరసింహారావు టౌన్ పార్టీ అధ్యక్షులు వేమా వెంకట్రావు వీరందరికీ పార్టీ కండువగప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోగంటి మాట్లాడుతూ ఎన్డీఏ బలపరిచిన నందిగామ నియోజకవర్గం అభ్యర్థి అయిన తంగిరాల సౌమ్య విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి అయిన కేశినేని శివనాధులను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో నగరికంటి ఏసోబు కొండూరు శరత్ బాబు శేషం ముత్తయ్య జనసేన నాయకులు నగిరి కంటి ప్రభాకర్ వినోద్ విజయ్ బాబు ప్రవీణ్ తోటపల్లి క్రాంతి వేల్పుల పవన్ గుత్తా రత్నం నన్నపనేని సీతారామరాజు నన్నపనేని సాంబశివరావు నన్నపనేని బాబుగుర్రం రామకృష్ణ ఆర్.ఎస్.పి తాడపనేది లక్ష్మణరావు గుత్తా ఓంకార్ కోపూరు ఫణి తోటకూరదుర్గ నల్ల నాగుల అరుణ నంబూరు దుర్గారావు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అందించే ప్రభుత్వం అని ఎన్నుకోండి

**ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు**

నందిగామ, మే 9, మేజర్ న్యూస్: ఎన్నికలలో ప్రచారంలో భాగంగా గురువారం నాడు కంచెల, అయితే వరం, అంబర్పేట గ్రామాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న మేనిఫెస్టోకే ప్రజల విశ్వసనీయత ఉందన్నారు.చంద్రబాబు బూటకపు మాటలను ప్రజలు నమ్మరు .జగనన్న పాలనలో.... మీ కుటుంబానికి ఎంత మంచి జరిగిందో చూడండి అన్నారు.చంద్రబాబు హయాంలో మీ కుటుంబానికి ఏం జరిగిందో ఆలోచించండి ఎవరు మంచి చేశారో వారినే ఆశీర్వదించండి.జగనన్న పాలనలో మీ ఇంటికి వచ్చి వాలంటీర్లు సేవలు అందించారు.చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీల సభ్యుల ఇళ్ల చుట్టూ మీరు తిరిగారా అని ప్రశ్నించారుజగనన్న హయాంలో మీ గ్రామంలో ఎంత మందికి ఇళ్ల పట్టాలు వచ్చాయో చూడండి.జగనన్న కాలనీలలో ఎన్ని ఇళ్ళు కడుతున్నారో చూడాలన్నారు.చంద్రబాబు నాయుడు మీ గ్రామంలో.... ఏమైనా ఇళ్ల పట్టాలు ఇచ్చాడా.... ఆలోచించండి.... తెలుగుదేశం పార్టీ మీకు, మీ కుటుంబాలకు మీకు చేసిన మేలు ఏంటో చూడండి అన్నారు.ఫ్యాను గుర్తుకు ఓటెయ్యండి జగనన్నను గెలిపించండిమరొకసారి సుపరిపాలనను కొనసాగించండి అంటూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.





# చంద్రబాబు చేసిన మేలు ఒక్కటైన గుర్తుకు వస్తుందా?

**43వ రోజుకు చేరుకున్న ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం**

నందివాడ,గుడివాడ రూరల్ 09:ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం 43వరోజుకు చేరుకుంది. నందివాడ మరియు గుడివాడ రూరల్ మండలాల్లో గురువారం ఎమ్మెల్యే కొడాలి నాని తన పర్యటన చేపట్టారు. ఉదయం నందివాడ మండలంలోని... పుట్టగుంట.... పెదలింగాల.....చినలింగాల... చేదుర్తిపాడు...ఒద్దులమెరక గ్రామాల్లో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే కొడాలి నాని.....సాయంత్రం గుడివాడ రూరల్ మండలంలోని ఎబి.నగర్....మెరకగూడెం... లింగవరం ప్రచారం చేపట్టనున్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా తమ గ్రామాలకు విచ్చేసిన ఎమ్మెల్యే కొడాలి నానికు పూల వర్షం కురిపిస్తూ గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలుకుతున్నారు. ప్రచారంలో భాగంగా గ్రామాల్లోని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్... బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ఎమ్మెల్యే కొడాలి నాని నివాళులర్పించారు. ప్రతి గ్రామంలో వందలాది మంది తరలివచ్చి ఎమ్మెల్యే కొడాలి నానిను తమ గ్రామాల్లో పూల వర్షంతో నడిపించారు. గ్రామాల వారీగా పర్యటనలు చేస్తూ సీఎం జగన్ కు మద్దతుగా నిలుస్తూ.. ఫ్యాన్ గుర్తుకి ఓటు వేసి గుడివాడ వైసీపీ ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ ఎన్నికల్లో మోసాల చంద్రబాబు... ఆయనకు వంత పాడేపెత్తందారులతో యుద్ధం చేస్తున్నామన్నారు.వాలంటీర్లు ఇంటికే రావాలన్న....పెదవాళ్ల బతుకు మరాలన్నా...వైద్యం.... వ్యవసాయం మెరుగుపడాలన్నా.... రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై నొక్కాలని ఎమ్మెల్యే కొడాలి నాని పిలుపునిచ్చారు.మేనిఫెస్టో ను చెత్తబుట్టలో వేసే సంప్రదాయాన్ని సీఎం జగన్ మార్చేశారని కొడాలి నాని అన్నారు.. 99 శాతం మేనిఫెస్టో అమలుచేసి.. 59 నెలల కాలంలో 2 లక్షల 70 వేల కోట్లు అక్క, చెల్లెమ్మలు ఖాతాలకు పంపించాం అని తెలిపారు. వివక్ష, లంచాలకు తావు లేదు.. ప్రభుత్వ స్కూళ్లలో డిజిటల్ బోధన, ట్యాబ్‌లు, బైలింగువల్ టెక్స్ట్ పుస్తకాలు.. ఇలా గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చామని కొడాలి నాని అన్నారు.అమ్మ ఓడి, గోరుముద్ద, విద్య దీవెన, వసతి దీవెన.. గతంలో ఎప్పుడైనా చూశారా? అని ప్రజలను ఎమ్మెల్యే నాని ప్రశ్నించారు.అక్క చెల్లెమ్మలకు ఆసరా, చేయూత, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, 31 లక్షల ఇళ్ల పట్టాలు, 21 లక్షల ఇల్లు.. గతంలో ఎపుడైనా జరిగాయా.... ఇవన్నీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గణతేనని ఎమ్మెల్యే కొడాలి నాని పేర్కొన్నారు.25 లక్షల వరకు ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా, విలేజ్ క్లినిక్, ఫామిలీ డాక్టర్, ఆరోగ్య సురక్ష.. లాంటి కార్యక్రమాలతో ప్రజలందరికీ ఆరోగ్య భద్రత కల్పించామన్నారు. 600 సేవలు అందించే సచివాలయం, ఇంటి ముంగిటకే పౌర సేవలు, 3 వేల పెన్షన్... గుమ్మం వద్దకే అందుతున్నాయన్నారు. 14 ఏళ్లు 3 సార్లు సీఎం అని చెప్పే చంద్రబాబు చేసిన మేలు ఒక్కటైన గుర్తుకు వస్తుందా.. అని కొడాలి నాని అన్నారు. ప్రజలందరూ తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా నన్ను.... ఎంపీగా సింహాద్రి చంద్రశేఖర్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ పెయ్యల ఆదాం, జడ్పిటిసి కందుల దుర్గాకుమారి, వైస్ ఎంపీపీ పూడి సుధాకర్, ఏపీ టూరిజం డైరెక్టర్ నగుళ్ళ సత్యనారాయణ,



కృష్ణాజిల్లా యువజన విభాగ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, కో-ఆపరేటివ్ బ్యాంక్ ప్రెసిడెంట్ కొండపల్లి రంగారెడ్డి, గుడివాడ నియోజకవర్గం బూత్ కమిటీ ప్రెసిడెంట్ బట్టిపాటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీలు గోవాడ నిర్మలకుమారి, వెన్న ప్రభావతి, గుజ్జుల చైతన్య జ్యోతి, పిట్ట విశ్రాంతమ్మ, గుత్తా సత్యనారాయణ (చిన్ని), సచివాలయ కన్వీనర్ చైర్మన్ దేశిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి కమిటీ చైర్మన్ కొండపల్లి కుమార్ రెడ్డి, సర్పంచులు తెన్నేటి భాస్కర్ రెడ్డి, కలపాల సుధారాణి, సరెళ్ల రత్నకుమారి, తప్పిట ధనలక్ష్మి,, జాజుల జోస్నా దేవి, కర్నాటి సత్యనారాయణ,తెనాలి అనరుణకుమారి, వసంతల సత్యవతి, గూడపాటి రజిని, లిపుట్టగుంట, పెద్దలింగాల, చిన్నలింగాల, చేదుర్తిపాడు, కండ్రిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులులి తుమ్మలపల్లి సతీష్, దండికోట ప్రసాద్, గాడీల ప్రకాశం, వెంకటేశ్వరరావు, ఆత్కూరి సీతారామాంజనేయులు, కొలకలేటి భవాని, పుల్లయ్య, చిన్ని, లినందివాడ మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులులి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మొండ్రు వెంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోట నాగరాజు, కందుల నాగరాజు, చింతాడ నాగూరు, పరిమి అమృత బాబు, పామర్తి మురళీకృష్ణ, బేతపూడి నవరత్నరాజు, రాజులపాటి చంద్రశేఖర్, కొండపల్లి చంద్రశేఖర రెడ్డి, కటికల సూర్యచంద్ర, రాజేష్, పూడి సుధాకర్ రావు, సకలాబత్తిన దిలీప్ కుమార్, మేడేపల్లి ప్రసాద్, లినియోజకవర్గ పరిధిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులులి పర్వతనేని ఆనంద్, గిరి బాబాయ్, పిల్లి బెనర్జీ, సూరపనేని కళ్యాణ్, తోట రాజేష్, ఘంటా సురేష్, పుల్లెట్టుకుర్తి వినయ్, చుండి బాబి, చుండూరి శేఖర్, నీరుడు ప్రసాద్, అబ్దుల్ రజాక్, గుడివాడ టౌన్, రూరల్, గుడ్లవల్లేరు మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ విభాగాల నాయకులు, కొడాలి నాని అభిమానులు, పెద్ద సంఖ్యలో ప్రజానీకం పాల్గొన్నారు.

# ఎన్డీయేే కూటమి గెలుపు ఖాయం - జగన్ ఓటమి తథ్యం

**-కేశినేని జానకి లక్ష్మీ**

**-28వ డివిజన్ లో ఎన్నికల ప్రచార ర్యాలీ**

**-జానకి లక్ష్మీ, బొండా సుజాతలకు ఘన స్వాగతం**

విజయవాడ,మేజర్న్యూస్:రాష్ట్రంలో జగన్ అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా వున్నారు.ఎన్ని కుట్రలు, కుయుక్తులు పన్నినా ఎన్డీయే కూటమి గెలుపును ఎవరూ ఆపలేరని చంద్రబాబు ముఖ్యమంత్రి కావటం ఖాయం, జగన్ ఓటమి తథ్యమని కేశినేని జానకి లక్ష్మీ అన్నారు. ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ వారి సతీమణులు కేశినేని జానకి లక్ష్మీ, బొండా సుజాత కలిసి 28వ డివిజన్ లో గురువారం ఎన్నికల ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ సత్యనారాయణ పురం లోని బాబురావు మేడ వద్ద నుంచి లక్ష్మీనగర్, శ్రీనగర్ కాలనీ వరకు సాగింది. వీరిద్దరికి ఆ డివిజన్ మహిళలు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా మంగళహారతులిచ్చారు. ఎన్నికల ప్రచార రథం వైపు వున్న కేశినేని జానకి లక్ష్మీ, బొండా సుజాత ఓటర్లకి అభివాదం



చేయటంతో పాటు, విక్టరీ సింబల్ చూపిస్తూ సైకిల్ గుర్తుకి ఓటు వేయాలని అభ్యర్ధించారు. ఈ సందర్భంగా కేశినేని జానకి లక్ష్మీ మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలో రాగానే మహిళలకు అమలు చేయబోయే సంక్షేమ పథకాలు వివరించారు. జగన్ నాసిరకం మద్యంకి అనుమతులు ఇవ్వటం వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డుపాలవుతున్నాయన్నారు. మే13వ తేదీ ఓటర్లందరూ సైకిల్ గుర్తుకి ఓటు వేయాలని కోరారు. కరెంట్ చార్జీలు తొమ్మిది సార్లు పెంచి విద్యుత్ వాడాలంటే భయపడేలా చేశాడని ఆవేశం వ్యక్తం చేశారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే చంద్రబాబు కరెంట్ చార్జీలు పెంచరని హామీ ఇచ్చినట్లు తెలియజేశారు. ఎన్డీయే అభ్యర్థుల్ని సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ కార్పొరేటర్ వీరమాచినేని లలిత, డివిజన్ ప్రెసిడెంట్ శ్రీను, సెక్రటరీ పవన్, జోగినాయుడు, ధనలక్ష్మీ, భారతిలతోపాటు టిడిపి,బిజెపి,జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాక్షేత్రంలో మీకు చెప్పుదెబ్బలు తప్పవు

**షేక్ గౌస్ మొహిద్దీన్, జియంసి బాషా**

విజయవాడ పశ్చిమ,మేజర్న్యూస్: మైనారిటీలను అణగదొక్కుతున్న బిజేపికి కొమ్ముకాస్తున్న మైనారిటీ ద్రోహులారా ఖబడ్దార్ అని జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మెన్ షేక్ గౌస్ మొహిద్దీన్,పార్టీ రాష్ట్ర కార్యదర్శి జియంసి బాషా హెచ్చరించారు.బుధవారం కొంతమంది టిడిపి మైనారిటీ నాయకులు వైసిపి అభ్యర్థులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం భవానీపురం



లోని వైసిపి కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా వక్ఫ్ బోర్డు ఛైర్మెన్ గౌస్ మొహిద్దీన్ మాట్లడుతూ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి విదులుస్తున్న ఎంగిలి మెతుకులకు ఆశపడిన కొంతమంది మైనారిటీ ద్రోహులు మతతత్వ బిజేపి జెండా మోస్తూ, మైనారిటీల ప్రయోజనాలను తాకట్టు పెట్టారని విమర్శించారు.ఏనాడూ ప్రజా ప్రతినిధిగా ఎన్నికవ్వని,కనీసం ఏనాడూ కార్పొరేటర్ గా కూడా గెలవని సుజనా చౌదరి దొడ్డిదోవన రాజ్యసభ ద్వారా పార్లమెంటుకు వెళ్లి బ్యాంకులను కొల్లగొట్టి ఆర్థిక నేరగాడిగా ఉన్నాడని అటువంటి సుజనా చౌదరి పశ్చిమ ప్రజలకు కుచ్చు టోపీ పెట్టడం ఖాయమని ఎద్దేవా చేశారు.షేక్ ఆసిఫ్ గారు ప్రతిపక్ష కార్పొరేటర్ గా గెలిచి పంజా సెంటర్ ప్రాంత వాసులకు విశేష సేవలందించారని,అటువంటి ఆసిఫ్ గారి గురించి మాట్లాడే అర్హత సుజనా చౌదరి కేశినేని చిన్ని చెప్పులు మోస్తున్న మైనారిటీ ద్రోహులకు లేదని విమర్శించారు.జి యం సి బాషా మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలకు దివంగత నేత వైఎస్ఆర్ 4శాతం రిజర్వేషన్ కల్పిస్తే,దానిని నీరు కార్చడానికి చంద్రబాబు ప్రయత్నించారని అటువంటి చంద్రబాబు పక్షాన,ముస్లింల రిజర్వేషన్ల ను రద్దు చేస్తాం అని ప్రకటించిన బిజేపి పక్షాన మాట్లాడుతున్న మైనారిటీ ద్రోహులను చరిత్ర క్షమించదని హెచ్చరించారు.ఎవరెన్ని అవాకులు చెవాకులు పేలినా పశ్చిమంలో గెలిచేది ఆసిఫ్ మాత్రమేనని,13 తరువాత సుజనా చౌదరి ముటా ముల్లె సర్దుకోక తప్పదని హెచ్చరించారుఈ కార్యక్రమంలో. బొమ్ము మధు వైయస్సార్ సిపి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పులుగు సుశీల రెడ్డి. హయత్.విశ్వేశ్వర గుడి ధర్మకర్తలు పీటల పద్మ. వడ్డాది అనిత జిల్లా మహిళా సెక్రెటరీ. రుద్రపాటి ప్రవంతి. జిఎంసి బాబు నాసర్.ఇమామ్ ఖాన్. తదితర నాయకులు పాల్గొన్నారు.

# జగనన్నకే యం.ఆర్.పీ.యస్,మద్దతు

**-మాధిగల ఆత్మ గౌరవం చంద్ర బాబుకు తాకట్టు పెట్టిన మంద కృష్ణ మాదిగ**

**-మాదిగల ద్రోహి చంద్రబాబు...**

**-దళిత వ్యతిరేకి నరేంద్ర మోడీ...**

**-రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మయ్య మాదిగ**

విజయవాడ కృష్ణలంక, మేజర్ న్యూస్:సంక్షేమ సారథి, అభివృద్ధి స్ఫూర్తి దాత ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డికి రాష్ట్ర ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మయ మాదిగ తెలిపారు.గుణదల వైసిపి పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ గెలుపు అంటే పేద, బడుగు, బలహీన వర్గాల గెలుపే లక్ష్యంగా పని చేయాలని

మాదిగలకు పిలుపు ఇచ్చారు.ఆడద్దపు, ప్రచారం చేయడం లో టిడిపి నేతలు పీహెచ్ డి చేశారు.మీ కుటుంబం లో మేలు జరిగితేనే ఓటు వేయమని అడిగిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అని కొనియాడారు.మంద కృష్ణ మాదిగ రాష్ట్ర మాదిగల ఆత్మగౌరవాన్ని చంద్రబాబు కు తాకట్టు పెట్టారు. టీడీపీ, బిజెపి నేతలు మాదిగల వర్గీకరణ ను తుంగలో తొక్కారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దళిత వ్యతిరేకి మంద కృష్ణ మాదిగ ఎన్డీఏ కూటమి కాళ్ళు ఏందుకు పట్టుకున్నాడో చెప్పాలి.రాష్ట్రం లో మాదిగలకు ఉనికిని నెల రాజేసిన వ్యక్తి చంద్రబాబు కాదా అని ఆయన ప్రశ్నించారు.రానున్న ఎన్నికల్లో కూటమి నేతలకు మాదిగలు ఓటు తో సమాధానం చెప్పాలి.బిజేపి అధికారంలోకి వొస్తే రాజ్యాంగం మారుస్తామని అంటున్నారు.రాజ్యాంగం



మారిస్తే మాదిగల ఉనికి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుంది.దళితుల పట్ల విషపు ప్రేమను నటిస్తున్న కూటమి నేతలు,మోడీ. హయాంలో ముస్లింలను గుజరాత్ లో ఊచకోత కోసారు.మణిపూర్ లో క్రైస్తవుల పై ఆరచకాలను మనం చూశాంబడుగు బలహీన వర్గాలకు మేలు చేస్తుంటే జగన్ ప్రభుత్వమే జగన్ మళ్ళీ గెలిపించుకుని ముఖ్యమంత్రిగా చేస్తాముఈ కార్యక్రమంలో కొమ్మూరి గరటయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకసభ్యులు, కొమరోల శ్రీనివాస్, మానికొండ క్రాంతి, బెనాడ్ మాదిగ, పాలవాయి చిన్న సోమయ్య,రాజేష్, బద్దేటి నోవా, రాజు, ఉమ్మడి ధనరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

నందిగామ, మే 9, మేజర్ న్యూస్:చందర్లపాడు మండలం గుడిమెట్ల రామన్నపేట గ్రామంలో ఎన్డీఏ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిని తంగిరాల



సౌమ్య , విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) విజయాన్ని ఆకాంక్షిస్తూ గ్రామ మైనార్టీ నాయకులు జాన్ బాషా ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీల సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, గతంలో చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటు చేశారని తెలిపారు.ఈ సమావేశంలో నందిగామ నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ ఖాజా ,నందిగామ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఇమామ్ జానీ,పట్టణ మైనార్టీ నాయకులు షేక్ ఉద్దండు,షేక్ హాని, గ్రామ నాయకులు అప్పారావు ఎలమంచిలి శ్రీనివాసరావు , గ్రామ పార్టీ అధ్యక్షులు తదితర నాయకులు పాల్గొన్నారు.





# సామినేని గెలుపు కోసం కుటుంబ సభ్యుల ఇంటింటి ప్రచారం

జగ్గయ్యపేట, మే 9, మేజర్ న్యూస్: చంద్రబాబు గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని మరోసారి ప్రజలను మోసగించడానికి సూపర్ సిక్స్ పథకాలంటూ వస్తున్న వారిని నమ్మొద్దని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను సోదరి బేబి అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా 22వ వార్డు నాగమయ్య బజారు నందు ప్రభుత్వ విప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను విజయాన్ని కాంక్షిస్తూ ఉదయభాను కుటుంబ సభ్యులు విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు.సోదరి బేబీ, కుమార్తె పద్మ ప్రియాంక, కోడలు కావ్య, మేనల్లుడు ప్రతీక్ ( బిన్ను) పలువురు మహిళా నేతలతో కలిసి ఇంటింటి ప్రచారాన్నినిర్వహించారు. నియోజకవర్గానికి ఉదయభాను చేసిన అభివృద్ధి ని ప్రజలకు వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎంపీగా కేశినేని ఎంపీ నాని ని, ఎమ్మెల్యేగా సామినేని ఉదయభాను ని ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# మీరు ఓటు వేయండి..అధికారులపై చర్యలు తీసుకుంటాం..

**-ఇప్పటికే ఎన్నికల కమిషన్ కి నివేదిక అందించాం**
**-ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి**
**-వచ్చే ఎన్నికలలోపు మీ గ్రామంలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేస్తాం**
**-మీకు కలిగిన అసౌకర్యానికి క్షమించండి**
**-నిడమర్రు దళితవాడ ప్రజలకు కలెక్టర్,ఎస్పీ భరోసా**

కృత్తివెన్ను మే 9 మేజర్ న్యూస్. ఓటు అనేది ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు వినియోగించుకోవాల్సిన ఆయుధం అని ఓటును వినియోగించకపోతే దానివల్ల గ్రామానికి నియోజకవర్గానికి తద్వారా రాష్ట్రానికి నష్టం వాటిల్లవచ్చని ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ డీకే బాలాజీ కోరారు. గురువారం కృత్తివెన్ను మండలంలోని నిడమర్రు దళితువాడ గ్రామం లో కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ ఎన్నికల అధికారి తదితరులు పర్యటించారు. ఇటీవల నిడమర్రు దళితవాడ ప్రజలు ఓటు వేయమని ప్రకటన చేయడంతో ఉన్నతాధికారులు ఆ గ్రామానికి విచ్చేశారు. దీనిపై గ్రామస్తులు మాట్లాడుతూ 50 సంవత్సరాలుగా మా నిడమర్రు దళితవాడ గ్రామంలో 208 పోలింగ్ బూత్ కొనసాగుతుందని మా దళితవాడు గ్రామం నుంచి సుమారు 400 ఓట్లు ఉన్నాయని అయితే స్థానిక వీఆర్వో దుర్గ సంబంధిత అధికారులు పక్కనే ఉన్న వేరే గ్రామానికి పోలింగ్ బూత్ ను తరలించడం వల్ల మా మనోభావాలు దెబ్బతిన్నాయని అందుకనే ఓటు వేయలేమని ప్రకటించినట్లు కలెక్టర్ కు విన్నవించారు. మా గ్రామంలో ఉన్న తుఫాను షెల్టర్ లో208 పోలింగ్ బూత్ గత యాభై సంవత్సరాలుగా కొనసాగుతుందని తుఫాన్ షెల్టర్ బిల్డింగ్ శిధిలావస్తు చేరడంతో స్థానిక ఎన్నికల్లో ఎస్సీ కమ్యూనిటీ హాలులో ఎన్నికలు నిర్వహించారని తెలిపారు. అయితే కావాలనే స్థానిక రెవెన్యూ అధికారులు గతంలో పనిచేసిన తహసిల్దార్ రామకోటేశ్వరరావు కుట్రపూరితంగా వ్యవహరించి మా గ్రామంలో ఉన్న



పోలింగ్ బూత్ ను పక్కనే ఉన్న గౌడుపాలెం గ్రామానికి తరలించడం పట్ల ఆవేదన చెందుతున్నట్లు వివరించారు. గత ఆరు మాసాలుగా అధికారులు చుట్టూ తిరుగుతూనే ఉన్నామని అయినప్పటికీ మా పట్ల న్యాయం జరగలేదని అలాంటప్పుడు ఓటు వేయలేమని గ్రామస్తులు తెగేసి చెప్పారు. దీంతో కలెక్టర్ డికె బాలాజీ మాట్లాడుతూ గతంలో జరిగిన విషయాలపై పరిశీలన జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని గ్రామంలో ఉన్న ఓటర్లంతా ఈ ఒక్కసారికి పక్క గ్రామంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ కు వెళ్లి ఓటు వేయాలని విన్నవించారు. మీకు కలిగిన ఇబ్బందికి క్షమించమని కలెక్టర్ గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. ఓటు వేసేటప్పుడు మీకు ఏమైనా ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరించేందుకు మేమంతా సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎస్పీ అద్నాన్ నయుమ్ అస్మి నిడమర్రు దళితవాడ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. దీనిపై దళిత సంఘ నాయకులు అధికారులు ఓటు వేయకపోతే ప్రశ్నించే హక్కును కోల్పోతామని నచ్చజెప్పి గ్రామస్తులను ఒప్పించి ఓటు వేసేందుకు సంసిద్ధంగా ఉండాలని కోరారు. దీనిపై స్పందించిన గ్రామస్తులు కలెక్టర్ , ఎస్పీ ఇతర ఉన్నతాధికారులు మా గ్రామంలో పర్యటించి మాకు హామీ ఇవ్వడం పట్ల కొంత ఉపశమనం ఉన్నప్పటికీ ఇదే పునరావృతం కాకుండా చూడాలని తిరిగి రాబోయే ఎన్నికలలోపు మా గ్రామంలోని మరల ఎన్నికల ప్రక్రియ జరిగి పోలింగ్ బూత్ మావద్ద ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో సమస్య ఓ కొలిక్కి వచ్చిందని భావించి అధికారులు గ్రామస్తులకు పూర్తి స్థాయిలో హామీ ఇచ్చారు. స్థానిక మహిళలు పోలింగ్ బూత్ తమ గ్రామం విడిచి వెళ్లపోవడంతో అధికారుల ముందు బోరున విలపించడంతో అక్కడున్న అధికారులు సైతం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రాజీవ్ కుమార్,తహసిల్దార్ సుందర్ సింగ్, ఎస్సై కే నాగరాజు, వాసు, సూర్యతేజ, ఆర్ఐ శివప్రసాద్ స్థానిక నాయకుడు బస్వాని బంగారు రాజు, పోలీస్ సిబ్బంది, దళిత సంఘ నాయకులు గరిక ముక్కు చంద్రబాబు, పాలపర్తి జాన్ రత్నం, ఈదా కిషోర్, సాదే రాజు, కాంతయ్య, విజయరాజు, గ్రామ పెద్దలు, పెద్దసంఖ్యలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ

-ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్
-టిడిపిలో చేరిన ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు
-వైసిపి వీడిన ముదిరాజ్ రాష్ట్ర కమిటీ సభ్యులు
-200 మంది టిడిపి కండువా కప్పుకున్న ముదిరాజ్ లు

విజయవాడ, మేజర్ న్యూస్ : చంద్రబాబు నాయుడునీ ప్రశ్నిస్తే సమాధనం చెబుతాడు, సమస్యకి పరిష్కారం చూపిస్తాడు. తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం స్థాపించిన పార్టీ.ముదిరాజ్ లకు ఏ సమస్యవచ్చినా అండదండగా వుంటానని విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ హామీ ఇచ్చారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో టిడిపి నాయకుడు, ఎన్టీఆర్ జిల్లా ముదిరాజ్



బిసి సాధికారక సమితి అధ్యక్షుడు దొంతాల బుచ్చిరామయ్య ఆధ్వర్యంలో వైసిపి నాయకుడు, ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చప్పిడి కృష్ణమోహన్ ముదిరాజ్ గురువారం కేశినేని శివనాథ్ సమక్షంలో టిడిపిలో చేరారు.

చప్పిడి కృష్ణమోహన్ కి మద్దతుగా ముదిరాజ్ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దుతగా నిలిచారు. వీరిలో తిరువూరు నియోజకవర్గ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రామినేని రామారావు, ముదిరాజ్ సంఘం కృష్ణ జిల్లా జనరల్ సెక్రటరి పిట్టు వెంకటరామయ్య, గుంజాల సుబ్బారావు, పిట్టు రమేష్, ముదిరాజ్ రాష్ట్ర నాయకులు మచ్చు జోగరావు, చప్పిడి సుదీర్, శ్రీకాంత్ చిట్టేటి, పద్మశాలి రాష్ట్ర సంఘం రాష్ట్ర నాయకులు పుట్ట విజయకుమార్ వున్నారు. వీరితో పాటుగా ముదిరాజ్ సంఘం సభ్యులు 200 మంది టిడిపి కండువా కప్పుకున్నారు. వీరందరికీ కేశినేని శివనాథ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ముదిరాజ్ రాష్ట్ర కార్యవర్గం అంతా టిడిపిలోకి చేరినందుకు అభినందనలు తెలుపుతూ ఆహ్వానం పలికారు. ఒక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా మీకు జగన్ మాట్లాడేందుక అపాయింట్మెంట్ ఇవ్వకపోవటం దారుణమన్నారు. చంద్రబాబు అందరితో మాట్లాడతారు.వారి ఇబ్బందులు తెలుసుకుని ఆ సమస్యలను పరిష్కరిస్తారని చెప్పారు. తెలుగుదేశం పార్టీకి బిసిలే వెన్నుముాక అన్నారు. ముదిరాజ్ లకు ఏ సమస్య వచ్చినా అండగా వుంటానని,ఎన్నికల తర్వాత రాష్ట్ర కార్యవర్గం సమావేశం ఏర్పాటు చేస్తే వస్తానని మాట ఇచ్చారు. అక్కడ మీ సమస్యలు చేబితే చంద్రబాబు దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. తాను చేయగలిగే పనులు తప్పక చేసి పెడతానన్నారు. ఎన్నికల రోజు మీ సంఘంలో అందరూ ఓటు వేసే విధంగా చూడాలని కోరారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చప్పిడి కృష్ణమోహన్ ముదిరాజ్ మాట్లాడుతూ వైసిపి వీడి టిడిపిలో చేరటంతో తనకి స్వేచ్ఛ వచ్చినట్లు గా వుందని తెలిపారు. వైసిపి పార్టీ లో ఒక అభిప్రాయం చెప్పటానికి లేదు. సోషల్ మీడియా నచ్చిన పోస్ట్ పెట్టడానికి వీల్లేదు నిర్భంధం పెరిగిపోయిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. వైసిపి వాడుకొని వదిలేసే రకమని విమర్శించారు. పని చేసే వాళ్లకి అక్కడ గుర్తింపు లేదు. అక్కడ పదవులు సూట్ కేసులు తెచ్చిన వారికే ఇస్తారని ఆరోపించారు. వైసిపి నాయకుల వైఖరికి విసిగిపోయి...రాష్ట్రాభివృద్ధితో పాటు ముదిరాజ్ సామాజికవర్గం అభివృద్ధి చంద్రబాబు నాయకత్వంలో జరుగుతుందనే నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు తెలియజేశారు. ఎన్డీయే కూటమి అభ్యర్ధుల గెలుపుకోసం కృషి చేస్తామన్నారు.

# తెలుగుదేశం లో చేరికలతో పెరుగుతున్న జోష్

కంచికచర్ల మే 9 మేజర్ న్యూస్ మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు పట్టణ పార్టీ అధ్యక్షులువేమా వెంకట్రావు తెదేపా నాయకుల ఆధ్వర్యంలో గురువారం కంచికచర్ల మోడల్ కాలనీ జంగాల కాలనీ అరుంధతి కాలనీలకు చెందిన 300 కుటుంబాల వారు వైసీపీని వీడి టీడీపీలోకి పెద్ద ఎత్తున చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి నాయకులు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ నూతనంగా పార్టీలకు చేరిన వారు టిడిపి పార్టీ విజయం కోసం పనిచేయాలని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో నన్నపనేని నరసింహారావు ,సాంబశివ రావు, సీతారామరాజు,



బాబు,గుత్త రత్నం, ఆర్.ఎస్.పి,తాడపనేనిలక్ష్మణరావు, గుర్రం రామకృష్ణ, గుత్తా ఓంకార్, తోటకూర దుర్గా, నల్ల నాగుల అరుణ ,నంబూరు దుర్గారావు, జంపాల ప్రసాదు,బాణావత్ సైదులు, సుధాకర్, కొండూరు శరత్ బాబు, నగరికంటి ఏసోబు ,జనసేన నాయకులు ప్రభాకర్ ,వినోద్, విజయబాబు, ప్రవీణ్ ,వేల్పుల పవన్, తోటపల్లి క్రాంతి, తదితరులు పెద్ద ఎత్తున మహిళలు పార్టీలో చేరారు.

# మేనిఫెస్టోతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధ్యం- తంగిరాల సౌమ్య

నందిగామ, మే 9, మేజర్ న్యూస్ టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడిగా విడుదల చేసిన మేనిఫెస్టోపై కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఇది ప్రజల గళం నుంచి వచ్చిన ప్రజా మేనిఫెస్టో అని చెప్పారు.గురువారం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా త్వర్లుపాడు ఆమె పర్యటించారు. ఆమెకు గ్రామాల్లో ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పట్టారు.హారతులతో స్వాగతించారు.ఈ క్రమంలో సౌమ్య మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేడమే కూటమి మేనిఫెస్టో లక్ష్యమని స్పష్టం చేశారు. యువగళం, ప్రజాగళం, జనవాణిలు, కూటమి విడుదల చేసిన వాట్సాప్ నెంబర్‌కు వచ్చిన 1లక్షా 30వేల వినతుల ఆకాంక్షల్లో నుంచి మేనిఫెస్టోను



రూపొందించామన్నారు.బాబు షూరిటీకి మోదీ గ్యారెంటీ తోడుగా ఉందని అన్నారు కూటమి మేనిఫోస్టోకు కేంద్ర సహకారం పూర్తిగా ఉందని తెలిపారు. కూటమి మేనిఫెస్టోలో ప్రాంతీయ సమతుల్యత ఉందని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు.జగన్ రెడ్డి తొత్తులతో కలిసి తయారు చేసిన మేనిఫెస్టో అట్టర్ ఫ్లాప్ అయ్యిందని చిత్తుకాగితంగా జనం దాన్ని చెత్త బుట్టలో వేస్తున్నారని వ్యాఖ్యలు చేవారు. జగన్ వైసీపీ ప్రభుత్వం యువతను నట్టేట ముంచాడుని, రైతులను దగా చేశాడని, ఉద్యోగస్తులను హింసించాడని జగన్ రెడ్డిని జనాలు నమ్మడంలేదు అని అన్నారు. కూటమి మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని, అందుకే అందరూ ఆదరించి పాలాభిషేకాలు చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు మొదటి సంతకం మెగా డీఎస్సీపై ఉంటుందని,రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై ఉంటుందని వెల్లడించారు.గ్రామాల్లోకి మాయ మాటలు మోసపూరిత వాగ్దానాలతో వస్తున్న మొండితోక వసూల్ బ్రదర్స్ కు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలన్నారు. అసెంబ్లీ అభ్యర్థిగా తనకు, విజయవాడ పార్లమెంట్ అభ్యర్థిగా కేశినేని శివనాథ్ (చిన్ని)కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. ప్రచారంలో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

సూర్య

తెలుగు రాష్ట్రాల్లో ప్రచురితమవుతున్న ప్రముఖ దిన పత్రిక ఎన్‌డిపి 'సూర్య'లో వ్యాపార, ఇతర ప్రకటనలు ఇచ్చి తమ పత్రికను ప్రోత్సహించాలి.

ప్రకటనలకోసం ఈక్రింది నెంబర్లను సంప్రదించాలి.

1. 9603461255
2. 9494662279

# వెనిగళ్ల శ్రీనివాసరావు మృతి దురదృష్టకరం..

**-రంగన్నగూడెం గ్రామ టిడిపి కి తీరని లోటు**
**-మృతుని కుటుంబానికి భవిష్యత్ లో పూర్తి అండ దండలు అందిస్తాం**
**-గన్నవరం ఎన్డీఏ కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు**

హనుమాన్ జంక్షన్, మే 9, మేజర్ న్యూస్ : పవన్ కళ్యాణ్ వారాహి యాత్రలో యువకుల బైక్ ర్యాలీ సందర్భం గా ఒక్క యువకుడు మోటార్ సైకిల్ తో రంగన్నగూడెం సీనియర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్త వెనిగళ్ళ



శ్రీనివాసరావు (56) ను గుద్దటం తో ఆయన తలకు తీవ్ర గాయాలు అవ్వడం తో స్థానిక టీడీపీ కార్యకర్తలు చికిత్స నిమిత్తం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షలు చేసి పరిస్థితి విషమం గా ఉంది అన్ని చెప్పడం తో వెంటనే విజయవాడ లోని హెర్ట్ అండ్ బ్రెయిన్ ఇన్స్టిట్యూట్ కు తరలించడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న గన్నవరం ఎన్డీయే కూటమి టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకటరావు కుటుంబ సభ్యులను ఫోన్ లో పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలి అని ఆంధ్ర హాస్పిటల్ వైద్యులకు సూచించారు. బుధవారం రాత్రి 10 గంటలు సమయంలో చికిత్స పొందుతూ వెనిగళ్ళ శ్రీనివాసరావు తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న యార్లగడ్డ వెంకటరావు వెంటనే ఆంధ్ర బ్రెయిన్ అండ్ హార్ట్ హాస్పిటల్ విజయవాడ కు విచ్చేసి శ్రీనివాసరావు భౌతిక కాయాన్ని సందర్శించి ఆయన భార్య , కుమారుడు కి తన ప్రగాఢ సానుభూతి నీ తెలియజేశారు..ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకటరావు మాట్లాడుతూ శ్రీనివాసరావు మృతి చాలా దురదృష్ట కరం అని, రంగన్నగూడెం గ్రామ టీడీపీ కి తీరని లోటు అని ఆయన కుటుంబానికి భవిష్యత్ లో పూర్తి అండ దండలు అందిస్తాం అని తెలిపారు.. ఈ కార్యక్రమం లో రాష్ట్ర టీడీపీ నాయకులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణ రావు, బాపులపాడు మండల యువత అధ్యక్షులు కలపాల సూర్యనారాయణ, రంగన్నగుడే%శ్% గ్రామ టీడీపీ అధ్యక్షులు మొవ్వ వేణు గోపాల్, ఎంపీటీసీ అధ్యక్షులు మొవ్వ శ్రీనివాసరావు, రంగన్నగూడెం గ్రామ టీడీపీ నాయకులు కసుకుర్తి అర్జున్ రావు, కసుకుర్తి కృష్ణ కిషోర్, యువత నాయకులు వేనిగళ్ళ జ్ఞాన శేఖర్, జలిపర్తి లక్ష్మరావు, కొల్లూరు చంద్రకాంత్, దాసరి వేణుగోపాల్, పొట్లూరి రవీంద్ర కుమార్, గన్నవరం మాజీ ఎంపీపీ పొట్లూరి బసవరావు, కంభంపాటి హేమంత్ కోటేశ్వర రావు, కలపాల వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు. ఉంగుటూరు మండలంలో ఎన్నికల ప్రచారం లో ఉన్న యార్లగడ్డ వెంకటరావు సోదరుడు యార్లగడ్డ సతీష్ ఈ విషయం తెలుసుకుని వెంటనే ఆంధ్ర హాస్పిటల్ కి విచ్చేసి శ్రీనివాసరావు భౌతిక కాయాని సందర్శించి ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి నీ తెలియజేశారు.

# మేము సైతం వైసిపి వైపే అంటూన్న ఇందిరా కాలనీ ప్రజలు

**మీకు అండగా నేనుంటా అంటున్న ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు**

కంచికచర్ల మే 9 మేజర్ న్యూస్ స్థానిక ఇందిరా కాలనీ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం దద్దరిల్లింది గురువారం పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ



అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు, కేశినేని నాని విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు కాలనీవాసులు అత్యంత ఉత్సాహంతో జై జగన్ జై వైసిపి అంటూ నినా దాలు చేస్తూ ప్రచారంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ మన నాయ కుల్ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైసిపి ఏర్పాటు చేసిన రాష్ట్రానికి సంబంధించి మేనిఫెస్టో, అలాగే నందిగామకు సంబంధించిన మేనిఫెస్టో, కంచికచర్ల చెందిన మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను ఇంటింటికి ప్రచారం చేస్తూ కరపత్రాలను అందించారు. ప్రజలను చైతన్యపరిచే విధంగా ప్రచారం చేస్తూ కొనసా గుతున్న అభివృద్ధికి సహకరించవలసినదిగా కోరారు ఇంటింటికి ప్రచారంలో భాగంగా ప్రతి ఒక్కరినీ కలిసి మరొక్కసారి డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు ని నియోజకవర్గ శాసనసభ్యులు గా పార్లమెంటు సభ్యులుగా కేసినేని నాని కి అవకాశం కల్పించమని సురేష్ బాబు కోరారు. స్థానిక నాయకులతో కలిసి వైసిపి కార్యకర్తలు, మహిళలు యువత పెద్ద ఎత్తున పాల్గొని ప్రచార కార్యక్రమం జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో రాము, పుల్లగూర బాబు, ఒర్సు నరసింహారావు, కావాటి ఉషారాణి రాంబాబు, గుగ్గులోత్ ఇందిరా శివనాయక్, ఒంటిపులి బాబు, కొనాల దూండీ, మేచర్ల రాజవంశి, తిరుపతిరాజు, వేముల గురవయ్య, బత్తుల వెంకటకోటేయ్య,




బత్తుల శ్రీను మేస్త్రి, గద్దల మహేష్, మోటం బ్రహ్మం, పస్తం యేసు, బైలపాటి మదారు,సమాన్ చినగోపీ, సమాన్ శ్రీను, యర్రంశెట్టి బాలయ్య,మంగినేని బుజ్జియ్య, షేక్ రజీమ్,నాని, రెడ్డి దాదె బుచ్చిబాబు దేవి రెడ్డి లక్ష్మీనారాయణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మేనిఫెస్టోలో హామీలలో 99 శాతం నెరవేర్చిన ఘనత వైసిపిదే

**సూరపనేని రాధాకృష్ణమూర్తి**

హనుమాన్ జంక్షన్, మే 9, మేజర్ న్యూస్ : బాపులపాడు మండలం రామన్నగూడెంలో వైసిపి సీనియర్ నాయకులు సూరపనేని రాధాకృష్ణమూర్తి, బట్టు ఆనంద్, సర్పంచ్ రెడ్డి రామాంజనేయులు ఆధ్వర్యంలో జోరుగా వైసీపీ ప్రచారం సాగింది. గురువారం గ్రామంలోని ఇంటింటికి తిరిగి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ, కరపత్రాలను అందజేశారు.



మేనిఫెస్టోలో చెప్పిన హామీల లో నూటికి 99 శాతం నెరవేర్చిన ఘనత వైసిపిదే అని అన్నారు. గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీ మోహన్ కు, పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ విజయం చేకూర్చవలసిందిగా ఓటర్లను అభ్యర్థించారు. గ్రామస్తులకు ఈవీఎం నమూనాను చూపిస్తూ తమ అమూల్యమైన ఓటును మూడో నెంబరు పై బటన్ నొక్కి వల్లభనేని వంశీని, సింహాద్రి చంద్రశేఖర్ ని గెలిపించవలసిందిగా కోరారు. ఈ ప్రచారంలో భారీ ఎత్తుగా కార్యకర్తలు పాల్గొని జై జగన్., జై జై వంశీ అంటూ నినాదాలు చేస్తూ విధులలో తిరిగారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ డికొల్లు రమేష్, గ్రామ వైసిపి పార్టీ ప్రెసిడెంట్ గండికోట రంగారావు, వార్డ్ మెంబర్లు నత్త విజయేంద్ర, దాసరి జోజమ్మ, రాచపూడి డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# దగా చేసిన జగన్ రెడ్డిని గద్దె దించి తీరుతాం

**కూటమి అభ్యర్థి కుమార్ రాజా**

పామర్రు,మేజర్ న్యూస్:దగా చేసిన జగన్ రెడ్డిని గద్దె దించి తీరుతామని పామర్రు నియోజకవర్గ ఎన్డీఏ అభ్యర్థి వర్ల కుమార్ రాజ పేర్కొన్నారు. మచిలీపట్నం పార్లమెంటు అభ్యర్థి వల్లభనేని బాలశౌరితో కలిసి గురువారం నియోజకవర్గ పరిధిలోని తోట్లవల్లూరు మండలంలో రోడ్ షో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్యాయం చేసిన ఏకైక సీఎం జగన్ రెడ్డే నని పేర్కొన్నారు. భారీగా తరలివచ్చిన కార్యకర్తలు, ఎన్డీఏ కూటమి నేతలతో పామర్రు నియోజకవర్గం జనసంద్రంగా మారింది. తొట్లవల్లూరు మండలం యాకమూరు, గరికపర్రు, కుమ్మమూరు, కనకవల్లి, పెనమకూరు, చాగంటిపాడు,దేవరపల్లి, ధూళిపూడి పాలెం, ఐలూరు మీదుగా రోడ్ షో నిర్వహించారు.ఎన్నికల్లో గెలిచేది కూటమే. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసేది చంద్రబాబు నాయుడేనన్నారు. బటన్ నొక్కుడు పేరుతో రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజల్ని దగా చేసిన జగన్ రెడ్డిని గద్దె దించినపుడు మాత్రమే ప్రజాస్వామ్య రాష్ట్రంలో బతుకుతుందన్నారు. రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చిన జగన్ రెడ్డి ఏ మొహం పెట్టుకుని మరోసారి అవకాశం ఇవ్వాలని కోరు తున్నాడో సమాధానం చెప్పాలని వర్ల కుమార్ రాజా డిమాండ్ చేశారు. తొట్లవల్లూరులో నిర్వహించిన రోడ్ షో.. క్రైౖ గుండెల్లో కలకలం రేపడం తథ్యం అన్నారు. పాలన మాటున పెత్తందారీతనం చూపిన జగన్ రెడ్డికి, నియోజకవర్గంలో క్రైౖ అనిల్ కుమార్‌కు తగిన గుణపాఠం చెప్పడం తథ్యమని వర్ల కుమార్ రాజా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓకే ఓకే మండల పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరం ప్రసాద్, మండల కార్యదర్శి లక్క రేణుక రావు, మండల జనసేన అధ్యక్షులు సేనివరపు సుమన్,రామినేని కుటుంబయ్య, జనసేన నాయకులు,బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొండితోక విజయాన్ని అపడం ఎవరికి తరం కాదు

**మొండితోక శశికళ**

కంచికచర్ల మే 9 మేజర్ న్యూస్ ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరని మొండితోక శశికళ అన్నారు సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గురువారం అంబేద్కర్ కాలనీ లో నందు విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు వెళ్లి



ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, నియోజకవర్గంలో మొండితోక జగన్మోహనరావు చేసిన అభివృద్ధిని తెలియపరుస్తూ ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని కోరారు.అధికార దాహంతో ఉన్న చంద్రబాబు మోసపూరిత మేనిఫెస్టోను రూపొందించి మరోసారి ప్రజలను మోసం చేయడానికి సిద్ధంగా ఉన్నాడని ప్రజలు నమ్మవద్దని అన్నారు. ఐదేళ్లలో ప్రతి ఇంటికి మేలు జరిగితేనే మే 13న జరిగే ఎన్నికల్లో తమకు ఓటేసి మరోసారి ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల సునీత ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు, ఎంపిటిసి సభ్యురాలు వేమా రోజు రమణి, అమర్లపూడి యోహాను తంగిరాల సుజీని అమర్లపూడి వెంకట్రావు అమర్లపూడి సురేష్ బర్రె శంకరావు చట్టి పద్మావతి మాడుగుల మధు, క్రీస్తు రాజు అమర్లపూడి వెంకటేశ్వరరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

# మైనార్టీ సంక్షేమం వైయస్ జగన్ తోనే సాధ్యం

నందిగామ, మే 9, మేజర్ న్యూస్: ముస్లిం మైనార్టీలతో,నియోజకవర్గ గ్రామ, గ్రామాలలో ముస్లింలతో వైసిపి మైనార్టీ నాయకులు ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ ముస్లిం నాయకులు మాట్లాడుతూ నేడు ముస్లింలకు బిజెపి టిడిపి జనసేన కూటమి వల్ల ఎన్ని రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము భవిష్యత్తులో బిజెపి అధికారంలోకి వస్తే మోడీ అమిత్ షా, ముస్లింలకు ఎంతో మేలు చేసే ముస్లిం పిల్లలకు చదువు






ఉద్యోగ రాజకీయ భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న 4%రిజిస్ట్రేషన్ ను ఎత్తివేస్తామని చెబుతున్న విషయాన్ని ఉటంకిస్తూ, దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గ 4% రిజర్వేషన్లు రాజ్యాంగం బద్ధంగా ముస్లింలకు రావడానికి చేసిన కృషికి జీవితాంతం రుణపడి ఉండాలన్నారు. మసీదులను ఈద్గాలను దర్గాలను బుల్డోజర్లతో కూలుస్తామని ముస్లిం స్త్రీలు ధరించే బుర్ఖా మరియు హిజాబాల్ పై ఆంక్షలు విధించడం, ఇద్దరు కంటే సంతానం ఎక్కువ ఉంటే పది సంవత్సరాల జైలు శిక్ష , ఎన్ ఆర్ సి, ఎన్టీఆర్, సిఏఏ తదితర అంశాలపై అవగాహన కలిగిస్తూ కూటమిని ముస్లింలంతా ఏకమై తరిమికొట్టాలని ముస్లిం సమాజాన్ని అనగదొక్కాలని చూస్తున్న బిజెపితో మిలకాత్ అయినా టిడిపి జనసేన లను తిప్పి కొట్టాలని పిలుపు పలికారు. ఈ కార్యక్రమం డాక్టర్. హసీనా బేగం, మైనార్టీ నాయకులు హెచ్ కే కరీముల్లా,రిటైర్డ్ దాదా సాహెబ్,జాఫర్, ముతవల్లిలు కమాల్ , ఇస్మాయిల్ రసూల్, కరిముల్లా, మున్నా, లాయర్ దాదా హుస్సేన్, లాయర్ కరిముల్లా, సుభాని, నాగుల్ మీరా, నాగుల్, జాన్ బాషా,మరియు మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.